నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
కర్నూలు | నంద్యాల
మంగళవారం | 17 సెప్టెంబరు 2024 | పేజీలు 8



నగరపాలక కమిషనర్ పి.వి. రామలింగేశ్వర్

### 'స్వచ్ఛతా హీ సేవా'లో
# భాగస్వామ్యం అవ్వాలి

- రేపటి నుండి 15 రోజుల పాటు రోజుకో కార్యక్రమం
- అక్టోబర్ 2న స్వచ్ఛత దివస్ నిర్వహణ
- రేపు కలెక్టరేట్ నుండి రాజ్‌విహార్ వరకు ర్యాలీ, మానవహారం
- నగరపాలక కమిషనర్ పి.వి. రామలింగేశ్వర్ వెల్లడి

**కర్నూలు, మేజర్ న్యూస్:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అక్టోబర్ 2న 'స్వచ్ఛ భారత్ దివస్' కార్యక్రమాన్ని నిర్వహించనున్న నేపథ్యంలో రేపటి నుంచి వచ్చే నెల ఒకటో తేదీ వరకు నగరంలో 'స్వచ్ఛతా హీ సేవా' పేరుతో మిగతా 2లో


**కర్నూలు కల్చరల్, మేజర్ న్యూస్:** సమాజంలో అందరూ సోదర భావంతో మెలగాలని, మహమ్మద్‌ప్రవక్త ఆశయాల కోసం పనిచేద్దామని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు. కర్నూలు నగరంలో సోమవారం ముస్లిం సోదరులు మిలాద్-ఉన్-నబి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మసీదులు, ఈద్గాలలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ప్రత్యేక ప్రార్థనల్లో కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, మాజీ ఎమ్మెల్యే, వైసీపీ కర్నూలు జిల్లా అధ్యక్షుడు ఎస్వీ మోహన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్‌లు పాల్గొన్నారు. మిగతా 7లో




ప్రార్థనలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే హఫీజ్‌ఖాన్

### సమాజంలో అందరూ
# సోదర భావంతో మెలగాలి

మమమ్మద్ ప్రవక్త ఆశయాల కోసం పని చేద్దాం..కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు ఘనంగా మిలాద్-ఉన్-నబీ వేడుకలు



ప్రార్థనలలో పాల్గొన్న ఎస్పీ మోహన్‌రెడ్డి

### నాడు హీరో..
# నేడు విలన్..

- 20 ఏళ్ల కాలంలో తరగబడిన పిఎస్ఆర్ చరిష్మా
- ఐపిఎస్‌గా మాయని మచ్చగా మిగిలిన సస్పెన్షన్
- అమ్మాయి గండం ఉందేమోనని హాస్యోక్తులు

కర్నూలు జిల్లాలో రెండేళ్ల పాటు హీరోగా వెలుగొంది రాయలసీమలోని ఫ్యాక్షన్ కారణంగా ఇబ్బందికర పరిస్థితుల నుంచి ప్రజలను గట్టెక్కించి శాంతియుత జీవనానికి దారి చూపిన సీనియర్ ఐపిఎస్ పిఎస్ఆర్ ఆంజనేయులు తాజా పరిస్థితుల్లో విలన్‌గా చెడ్డ పేరును మూటగట్టుకున్నారు. కర్నూలు జిల్లాలో ఫ్యాక్షన్ ఒక్కటే కాకుండా నల్లమల అడవిలో దొంగతనాలకు చెక్ పెట్టిన ఘనత దక్కించుకున్న ఆయన ఆ తరువాత ఒక సారి గుంటూరు ఎస్పీగా విధులు నిర్వహిస్తున్న సమయంలో కూడా వచ్చిన ఆరోపణల కారణంగా బదిలీ అయ్యారు. అయితే కర్నూలులో ఆయన పని తీరు కారణంగా ఆ బదిలీ అంశం పెద్దగా ప్రజల్లోకి వెళ్లలేదు. తాజాగా కొద్ది రోజుల్లో డిజిపి పదవిని పొందే అర్హత ఉన్న ఆయన గత ప్రభుత్వ పెద్దల మాటలకు తల వంచి చేసిన పొరపాట్లు సస్పెన్షన్ వరకు వెళ్లగడం గమనార్హం..



పిఎస్ఆర్ ఆంజనేయులు

**సూర్య ప్రతినిధి, కర్నూలు :** పిఎస్ఆర్ ఆంజనేయులు 1990 సివిల్స్ పరీక్షలో నెగ్గి ఐపిఎస్ అధికారిగా ఎంపిక య్యారు. ఆయన శిక్షణ పూర్తిచేసుకున్న అనంతరం తొలి సారిగా ప్రొబెషనరీ అధికారిగా 1992 నవంబరులో విధుల్లో చేరారు. ఒక ఏడాది ప్రొబెషనరీ కాలం పూర్తి చేసుకున్న ఆయన తెలంగాణాలోని గోదావరి ఖని ఎఎస్‌పిగా 1994 నవంబరులో బాధ్యతలు స్వీకరించారు. ఎఎస్పిగా సుమారు మూడేళ్ల పాటు పలు ప్రాంతాల్లో పని చేసిన ఆయనకు ఖమ్మం ఎస్పీగా నవంబరు 1997లో నియమితులయ్యారు. అక్కడి నుంచి కర్నూలు ఎస్పీగా 28 ఏప్రిల్ 2000న బదిలీ పై వచ్చారు.ఆయన రావడంతోనే మొదటి నక్సల్ ప్రభావిత ప్రాంతాలపై అవగాహన పెంచుకునేందుకు నల్లమల అడవిలో ఆకస్మికంగా వెళ్లి వచ్చే వారు. నక్సల్ ప్రభావం గురించి తెలుసుకుంటూనే జిల్లాలోని ఫ్యాక్షన్ పరిస్థితులపై మిగతా 2లో

### ముగిసిన గణనాథుడి
# నిమజ్జనోత్సవం

➲ రెండోరోజు 700ల విగ్రహాలు నిమజ్జనం

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** కర్నూలు నగరంలో గణేష్ నిమజ్జన కార్యక్రమం 2వరోజు సోమవారం కొనసాగింది. ఆదివారం ఉదయం ప్రారంభమైన నిమజ్జన కార్యక్రమం తెల్లవార్లు కొనసాగి సోమవారం ఉదయం 12గంటల వరకు సాగింది.నగరంలో కొలువుతీరిన సుమారు 2వేలకుపైగా గణనాథుడి విగ్రహాలను భక్తులుఅత్యంత భక్తి శ్రద్ధలతో శోభాయాత్రగా నిమజ్జనానికి తరలించారు. మిగతా 2లో





వినాయక విగ్రహాలను నిమజ్జనం చేస్తున్న దృశ్యం

### జీతాలు చల్లగా ..
# అవినీతి నిండుగా..

2లో



- అధికారులు..కాస్త మారండి సారూ..
- జీతాలు చాలవా..అవినీతి సొమ్ము కావాలా..!
- సచివాలయ ఉద్యోగులు అదే దారిలోనే..
- అమాయక ప్రజలే మీకు ఆదాయాలా..?
- తరాలు మారినా పద్ధతులు మారవా..!
- స్పందన ఫిర్యాదులకు స్పందన లేదా..?
- ఎసిబి అధికారులు ఎక్కడున్నారు..?

సూర్య

మంగళవారం | 17 సెప్టెంబరు 2024

# నాడు హీరో..నేడు విలన్..!

(మొదటి పేజి తరువాయి)

ఆయన దృష్టి సారించి ఫ్యాక్షనిస్టులకు ప్రధాన అనుచరులుగా పని చేస్తున్న వారిని గుర్తించారు. వారికి సంబంధించిన కేసుల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి వారిని కట్టడి చేస్తే తప్ప ఫ్యాక్షన్ నాయకులకు భయం ఉండదని భావించి జిల్లాలోని ఫ్యాక్షన్ నాయకుల ప్రధాన అనుచరులుగా పేరొందిన వారిని ఎన్‌కౌంటర్ చేయడం ప్రారంభించారు. రెండేళ్ల కాలంలో సుమారు 16 ఎన్‌కౌంటర్లలో 19 మందిని హతమార్చారని ఆరోపణలు ఉన్నాయి. ఈ ఎన్‌కౌంటర్ల కారణంగా ఫ్యాక్షన్ నాయకుల వెంట కాదు కదా వారికి కనపడటానికి కూడా ఇతర అనుచరులు భయపడి దాక్కున్నారు. కొందరు ఇతర రాష్ట్రాలకు పారిపోయి ప్రాణాలను రక్షించుకున్నారు. ఈ ఎన్‌కౌంటర్ల కారణంగా ఒక్క కర్నూలు జిల్లాలోనే కాకుండా రాయలసీమ, పల్నాడు ప్రాంతంలో కూడా ఫ్యాక్షన్ నాయకుల గుండెల్లో రైళ్లు పరుగెత్తి శాంతియుత జీవనానికి అలవాటు పడ్డారు. దాంతో బాంబుల మోత వినిపించే రాయలసీమ, పల్నాడు ప్రాంతాల్లో శాంతి వచనాలు వినిపించడం ప్రారంభించాయి. మరో వైపు ఆయన ఎస్పీగా పని చేస్తున్న కాలంలో నంద్యాల, గిద్దలూరు మార్గ మధ్యలో, ఆత్మకూరు, దోర్నాల ఘాట్ రోడ్డులో దారి దోపిడీలు జరిగేవి. ఆయన కర్నూలు నుంచి బదిలీ అయ్యే కొద్ది రోజుల ముందు దారి దోపిడీ కేసులను సమీక్షించి సుమారు 20 మందిని దొంగలుగా గుర్తించి వారికి జైలు శిక్ష పడేలా చేసిన విషయం కూడా ఆయనకు మంచి పేరు తీసుకువచ్చింది. ఆ తరువాత నల్లమల అటవీ ప్రాంతంలో ఇప్పటి వరకు దారి దోపిడీ ఘటనలు చోటు చేసుకోలేదు. ఎస్పీగా కర్నూలు జిల్లాలో ఎన్‌కౌంటర్లు చేస్తున్న ఆయనను కట్టడి చేసేందుకు అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు నాటి, నేటి ముఖ్యమంత్రి చంద్రబాబుపై ఒత్తిడి తీసుకువచ్చినా పిఎస్ఆర్ ఆంజనేయులుకు పూర్తి స్వేచ్ఛను ఇచ్చారు. దాంతో ఆయన ఫ్యాక్షన్ పరిస్థితుల నుంచి తమను గట్టెక్కించగలిగారని ప్రజలు ఆయనను హీరోగా కొనియాడారు. కర్నూలు నుంచి గుంటూరు ఎస్పీగా 2002 ఏప్రిల్ 12న బదిలీ అయిన సీతారామాంజనేయులు తన మొబైల్ ద్వారా ఒక మహిళకు అసభ్య సందేశాలు పంపారన్న ఆరోపణలు ఎదుర్కొన్నారు. దీనిపై విచారణకు ఆదేశించిన ప్రభుత్వం ఆయనను బదిలీ చేసింది. గుంటూరు ఎస్పీగా ఆయన కేవలం ఏడు నెలలు మాత్రమే పని చేసిన నాటి రాజధాని హైదరాబాదుకు 2002 నవంబరులో క్రైమ్స్ డిసిపిగా బదిలీ అయ్యారు. అక్కడ సుమారు ఎనిమిది నెలలు పని చేసి 2003 ఆగస్టులో కేంద్ర సర్వీసులకు వెళ్లారు. మళ్లీ 2004 అక్టోబరులో తిరిగి రాష్ట్రానికి వచ్చిన ఆయన ఎక్కువ కాలం నిఘా విభాగంలోనే సేవలందిచారు. గత ప్రభుత్వ హయాంలో కూడా ఆయన రాష్ట్ర నిఘా విభాగం అధిపతి హోదాలోనే ముంబైకి చెందిన సినీ నటి కాదంబరి జెత్మలానీ కేసులో తీవ్ర ఆరోపణలు ఎదుర్కొన్నారు. గుంటూరులో 20 ఏళ్ల క్రితం ఒక మహిళ చేతిలో బలి కావాల్సిన ఆయన బదిలీతో సరిపెట్టుకోగా తాజాగా మరో మహిళ కారణంగా సస్పెన్షన్ అయ్యారు. డిజిపి స్థాయి అధికారిగా ఉన్న ఆయన గత ప్రభుత్వంలో కూడా నిష్పక్షపాతంగా వ్యవహించి ఉంటే రాష్ట్ర డిజిపి పని చేసే అవకాశం దక్కించుకునే వారని అయితే ఆయనకు ఉన్న మహిళా గండం కారణంగా భారీ ఎత్తున చెడును మూట గట్టుకొని ఒక నాడు హీరోగా కీర్తించిన ప్రజలు నేడు విలన్‌గా చర్చించుకునే పరిస్థితులు రావడం గమనార్హం.

# ముగిసిన గణనాథుడి నిమజ్జనోత్సవం

నగరంలోని వినాయక ఘాట్ వద్ద గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అధికార యంత్రాంగం కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లను చేపట్టారు. మొదటిరోజైన ఆదివారం అత్యధికంగా విగ్రహాలను నిమజ్జనం చేశారు. అయితే నిమజ్జన శోభయాత్రలు కొనసాగడంతో సోమవారం వరకు నిమజ్జన కార్యక్రమం జరిగింది. భారీ విగ్రహాలను సైతం శోభయాత్రగా తరలించి గంగమ్మ ఒడికి భక్తులు చేర్చారు. దీంతో వినాయక ఘాట్ పరిసర ప్రాంతాలు జనసందోహంగా మారింది. మధ్యాహ్నం వరకు ట్రాఫిక్ ఆంక్షలు కొనసాగాయి. ఎలాంటి సంఘటనలు జరుగకుండా ప్రశాంతంగా నిమజ్జనం జరగడంతో జిల్లా అధికార యంత్రాంగం ఊపిరిపీల్చుకుంది.





# ‘స్వచ్ఛతా హీ సేవా’లో భాగస్వామ్యం అవ్వాలి

(మొదటి పేజి తరువాయి)

రోజుకొక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ పి.వి. రామలింగేశ్వర్ సోమవారం ఒక ప్రకటనలో కోరారు. తొలిరోజు మంగళవారం ఉదయం 07:30 గంటలకు, నగరపాలక అధికారులు, సిబ్బంది, సచివాలయాల కార్యదర్శులతో కలిసికలెక్టరేట్ నుంచి రాజ్ విహార్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు. అనంతరం అక్కడే మానవహారంగా ఏర్పడి, ప్రతిజ్ఞ చేయడం జరుగుతుందన్నారు. ఈ ర్యాలీకి ప్రజాప్రతినిధులు, జిల్లా ఉన్నతాధికారులు హాజరు అవుతారని పేర్కొన్నారు. పరిశుభ్రమైన దేశం –సురక్షిత ప్రజారోగ్యం కోసం నగరపాలకతో కలిసి స్వచ్ఛా హీ సేవా కార్యక్రమాల్లో ప్రజలంతా భాగస్వామ్యం అవ్వాలని కమిషనర్ కోరారు. అక్టోబర్ 1వ తేదీ వరకు రోజుకొక కార్యక్రమాన్ని నిర్వహించేలా షెడ్యూల్ రూపొందించామన్నారు. పరిసరాల పరిశుభ్రతపై మానవహారాలు, స్వచ్ఛతా పరుగు, బహిరంగ స్థలాల్లో ప్రతిజ్ఞ, మొక్కలు నాటడం, సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా పారిశుద్ధ్యంపై అవగాహన, తాగునీటి వనరుల క్లోరినేషన్, ఉద్యానవనాలు – పర్యాటక కేంద్రాల సుందరీకరణ తదితర కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని వెల్లడించారు. అక్టోబర్ 2వ తేదీన నగరపాలక కౌన్సిల్ హాలులో స్వచ్ఛ భారత్ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు.

# విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి



**గోనెగండ్ల,మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని బైలుప్పల గ్రామానికి చెందిన చాకలి తిక్కన్న(35) అనే వ్యక్తి విద్యుత్ షాక్కు గురై ఆదివారం రాత్రి మృతి చెందాడు. బంధువులు, గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు చాకలి తిక్కన్నకు భార్య పార్వతి, ఇద్దరు కుమారులు ఉన్నారు. వీరు కూలీ పనులు చేసుకుంటూ గ్రామంలోనే జీవనం సాగిస్తున్నారు. తిక్కన్న కూలీ పనులు చేసి వచ్చిన డబ్బులతో మేకలను కొనుగోలు చేసి తెచ్చుకున్నాడు. అయితే తన ఇంటి గొడకు అనుకొని మేకల కోసం రేకుల షెడ్డును ఏర్పటు చేశాడు. ఆదివారం రాత్రి రేకుల షెడ్డులో కరెంట్ పడకపోవడంతో కరెంట్ బోర్డు దగ్గర ప్లగ్గును పట్టుకొని కరెంట్ను వేయడానికి ప్రయత్నం చేయబోగా ప్రమాదవశాత్తు కరెంట్ షాక్కు గురైయ్యాడు. దీన్ని గమనించిన కొడుకు కరెంట్ సప్లైను ఆఫ్ చేశాడు. తిక్కన్న స్పృహ కోల్పోయి కిందపడ్డాడు. చుట్టు పక్కవారి సహాయంతో కుటుంబ సభ్యులు తిక్కన్నను తెర్నేకల్ ఆస్పత్రికి తరలించగా గ్రామ శివారులో మరణించినట్లు తెలిపారు. కుటుంబ పెద్ద ఆకస్మత్తుగా చనిపోవడంతో వారి రోధనలు చుట్టుపక్కల వారిని కంటతడి పెటించాయి.

# వర్షాల వలన దెబ్బతిన్న రైతాంగాన్ని ఆదుకోవాలి

**– సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు**

**ఆస్పరి, మేజర్ న్యూస్:** ఆస్పరి మండలంలో ఇటీవల కురిసిన భారీ వర్షాల వలన దెబ్బతిన్న రైతాంగాన్ని వెంటనే ఆదుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నారాయణ డిమాండ్ చేశారు. సోమవారం ఆస్పరి మండల కేంద్రంలో సీపీఎం పార్టీ కార్యాలయంలో పార్టీ మండల కమిటీ సమావేశం మల్లేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయ మాట్లాడుతూ, ఇటీవల కురిసిన భారీ వర్షాల వలన హంద్రీ పరివాహక ప్రాంతంలో రైతులు వేసిన పంటలు పూర్తిగా నష్టపోవడం జరిగిందని, ఇప్పటివరకు అధికారులు తూతూ మంత్రంగా సర్వే చేశారేతప్ప నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవడంలో అధికారులు పూర్తిగా విఫలం చెందారన్నారు. రైతులు ఎకరానికి 30వేల నుంచి 40వేల వరకు పెట్టుబడి పెట్టి తీవ్రంగా నష్టపోయారన్నారు. రైతులకు ఎకరానికి రూ.30వేలు పంట నష్టపరిహారం ఇవ్వాలని, తక్షణమే జిల్లా కలెక్టర్, వ్యవసాయ శాఖ అధికారులు పర్యటించి యుద్ధప్రాతిపదికన పంటనష్టపరిహారం అంఛనా వేసి రైతులకు అందజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు బాలకృష్ణ, మండల కమిటీ సభ్యులు రామాంజనేయులు, సుందర్ రాజు, యూసూఫ్, రామాంజనేయులు, మధురెడ్డి, మసాల రవి, తదితరులు పాల్గొన్నారు.

# జీతాలు చల్లగా..అవినీతి నిండుగా..

**దేవనకొండ, మేజర్ న్యూస్ :** మాది ప్రజా పాలన అంటే మాదే ప్రజా పాలనంటూ నాటి నుండి నేటిరకు యేళ్ల తరబడి రాజకీయ నాయకులు ఎన్నికల సమయంలో ఊదరకొడుతూ వారి గెలుపు కోసం రాజకీయాలు చేస్తున్నారు.అయితే ఇందులో ప్రధానంగా ఎవరు అధికారంలో ఉన్నా ప్రజా సమస్యలను పరిష్కరించాల్సింది మాత్రం ప్రభుత్వం అధికారులే.అయితే ఇందులో ప్రధానంగా రెవెన్యూ,ప్రజా పరిషత్,పోలీసు,విధ్యుత్,వ్యవసాయం శాఖలకు సంబందించిన సమస్యలు ఎక్కువగా ఉన్న సంగతి తెలిసిందే.గ్రామ స్థాయిలో ఉన్నటువంటి చిన్న పాటి సమస్యల పరిష్కారం కొరకు అమాయక ప్రజలు మండలంలోని ఆయా అధికారుల దగ్గరకు రావాల్సిందే.ఆ అమాయక ప్రజల అవకాశమే కొందరు అవినీతి అధికారులకు ఆదాయాలుగా మారాయి.ఏ సమస్య పరిష్కారం కావాలన్నా వారికి ముందుగా బాధితుడి నుండి వచ్చే అవినీతి సొమ్ము కావాల్సిందే.నీకు పని జరుగుతుందో లేదో తరువాత సంగతి వారికి మాత్రం ముందుగా ముడుపులు ముట్టాల్సిందే.అప్పుడే బాధితుడికి సంబంధించిన సమస్యల పరిష్కారానికి ముందుకెళ్తారు.ఇందులో మరో ట్విస్ట్ ఏమిటంటే అవతల వ్యక్తి కూడ ఆ అధికారులను సంప్రదించి ముడుపులు చెల్లిస్తే నిజాయితీ గల బాధితుడి పని కూడ పక్కన పెట్టి ఈ రోజు చేస్తాం రేపు చేస్తాం అంటూ కాలయాపన చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారు. విసుగు చెందిన బాధితులు ఇక్కడ అధికారులు పట్టించుకోవడం లేదని జిల్లా అధికారులకు స్పందనలో ఫిర్యాదు చేస్తే కూడ మీరు స్పందనలో ఫిర్యాదు చేశారు కదా ఆ అధికారులే నీ సమస్యను పరిష్కరిస్తారని హేళన చేస్తూ వారు ఏదో విచారణ చేశామని అక్కడ సమస్య జఠిలమని జిల్లా అధికారులకు నివేదికలిచ్చి ఆ సమస్యలను పక్కన పెడతారు.అవినీతికి అలవాటు పడిన కొందరు అధికారులు చేస్తున్న పనులు వలన నిజాయితీగా ఉన్న అధికారులకు సైతం చెడ్డ పేరు తీసుకువస్తున్నారు.వేల నుండి లక్షల్లో జీతాలు తీసుకుంటున్న అధికారులు సైతం తమ జీతం తమ అకౌంటులో చల్లగుండాలి అవినీతి సొమ్ము నిండుకుండలా రావాలనే ధోరణిలో వ్యవహరిస్తూ కేవలం బాధితుల నుండి వస్తున్న అవినీతి సొమ్ముతోనే తమ కుటుంబాలను పోషించుకుంటున్నారనే ఆరోపణలున్నాయి.ఇందులో గత ప్రభుత్వం నియమించిన నవ యువకులు సచివాలయ ఉధ్యోగులు సైతం చేరడం గమనార్హం. ఉధ్యోగాలు రానంతవరకు ప్రస్తుత సమాజంలో అవినీతి అరికట్టాలంటే నేటి యుకులు నిలదీయాలని పలు ప్రసంగాలలో పలువురు ప్రగల్భాలు చెబుతున్నప్పటికీ ఉధ్యోగాలు వచ్చిన తరువాత మేమూ అంతే అన్న చందంగా వ్యవహరించడం నేటి తరానికి సిగ్గుచేటుగా చెప్పవచ్చు. అయితే అవినీతిని అరికట్టాల్సిన ఎసిబి అధికారులు ఎక్కడున్నారో అర్థం కావడం లేదంటున్నారు.ప్రతి నెల ఓ శాఖలో ఎసిబి అధికారులు దాడులు నిర్వహిస్తే ఇలాంటి అవినీతి అధికారులకు ఫుల్‌స్టాప్ పెట్టవచ్చని పలువురు మండల ప్రజలు ఆశిస్తున్నారు.అయితే ఇప్పటికే ఆయా శాఖలలోని పలువురు అవినీతి అధికారుల చిట్టా సిద్ధమైందని ఇంకా పూర్తి వివరాలతో బాధితులు తమను సంప్రదిస్తే ఆయా శాఖలకు సంబంధించిన అవినీతి భాగోతం త్వరలోనే సూర్య దిన పత్రికలో ప్రచురితం కావడం జరుగుతుంది.

**ప్రజా సమస్యలు పేరుకుపోయాయి : సిపిఐ మండల కార్యదర్శి నర్సారావ్ :** పేరుకే వ్యవస్థలో మార్పు తప్ప అధికారులలో ఎక్కడా మార్పు కనిపించడం లేదని అధికారుల అలసత్వంతో మండలంలో రోజు రోజుకు ప్రజా సమస్యలు పేరుకుపోయాయని సిపిఐ మండల కార్యదర్శి నర్సారావ్ అన్నారు.గత కొన్నేళ్లుగా రైతులు,ప్రజలు తమ సమస్యలు పరిష్కారం కొరకు ఆయా శాఖల ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగినా తమ సమస్యలు పరిష్కారం కావడం లేదని పలువురు ప్రజలు తమ వద్ద ఆవేధనను వ్యక్తం చేయడంతో వారితో కలిసి కార్యాలయాల చుట్టూ తిరిగినా ఏదో ఒక సాకు చెబుతూ కాలయాపన చేస్తున్నారని మండి పడ్డారు.దీంతో గత్యంతరం లేక కొందరు మాకు తెలియకుండానే అధికారులకు లంచంగా ఇచ్చుకొని పనులు చేసుకుంటారని మండి పడ్డారు.ఇలాంటి అధికారులు ఉన్నంతవరకు మండలంలో సమస్యలు ఎక్కడికక్కడే పెండింగులో ఉండాల్సిందేనని తెలిపారు.ముఖ్యంగా స్థానికులను మండలంలో విధులు చేపట్టకుండా జిల్లా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

# ప్రతి ఒక్కరూ ప్రథమ చికిత్సపై అవగాహన కలిగి ఉండాలి

## - డా. చంద్రశేఖర్ అసోసియేట్ ప్రొఫెసర్ స్విమ్స్



**బేతంచెర్ల మేజర్ న్యూస్ :** అత్యవసర సమయంలో అందించే ప్రథమ చికిత్సపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని రెడ్ క్రాస్ సొసైటీ ప్రథమ చికిత్స శిక్షకులు అసోసియేట్ ప్రొఫెసర్ స్విమ్స్ డాక్టర్ చంద్రశేఖర్ అన్నారు. సోమవారం బేతంచెర్ల శేషారెడ్డి హై స్కూల్ నందు శేష సాయి మెయిన్స్ రాజేంద్రనాథ్ మెయిన్స్ సిబ్బందికి రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కార్యవర్గ సభ్యుడు నాగ సురేంద్ర ఆధ్వర్యం లో ప్రథమ చికిత్స శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సదస్సులో డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ అత్యవసర సమయంలో (సీపీఆర్) చేసే విధానాన్ని తెలుసుకోవడం వలన ప్రాణాలు కాపాడవచ్చునని తెలిపారు. వైద్య సదుపాయం అందేలోపు ప్రథమ చికిత్స అందించడం వలన చాలా వరకూ ప్రాణా పాయం లేకుండా కాపాడవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో శిక్షణకు హాజరైన వారికి అత్యవసర పరిస్థితుల్లో రక్తస్రావం జరగకుండా ఎలా కాపాడాలి,ప్రమాదాలు జరిగినప్పుడు ఆసుపత్రికి వెళ్లే దాకా కట్లు ఎలా కట్టాలి పేషెంట్ ని ఎలా తీసుకువెళ్లాలి అనే విషయాలను క్షుణ్ణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ జిల్లా కోఆర్డినేటర్ రాజు నాయక్ మాట్లాడుతూ దాదాపు 30 మంది ప్రథమ చికిత్స పై శిక్షణ పొందారని తెలిపారు.

# ముగిసిన రెడ్‌క్రాస్ ప్రథమ చికిత్స శిక్షణ


ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి ప్రథమ చికిత్స ఎలా చేయాలో వివరిస్తున్న రెడ్‌క్రాస్ సిబ్బంది

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** ప్రతి ఒక్కరు ప్రథమ చికిత్సపై అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఉందని డాక్టర్ చంద్రశేఖర్ తెలిపారు. రెడ్‌క్రాస్ సొసైటీ ప్రథమ చికిత్స శిక్షకులు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో బేతంచెర్ల శేషారెడ్డి హైస్కూల్‌లో శేషసాయి మెయిన్స్ రాజేంద్రనాథ్ మెయిన్స్ సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. మూడు రోజుల నుంచి జరుగుతున్న చికిత్స శిక్షణ కార్యక్రమాలు సోమవారంతో ముగిశాయి. ఈసందర్భంగా డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ అత్యవసర సమయంలో కార్డియో పల్మనరీ రీససిటేషన్ చేసే విధానాన్ని తెలుసుకోవడం వల్ల ప్రాణాలు నిలబెట్టవచ్చన్నారు. వైద్య సదుపాయం అందేలోపు ఫస్ట్ ఎయిడ్ అందించడం వల్ల చాలా వరకు ప్రాణాపాయం లేకుండా చూడవచ్చన్నారు. కార్యక్రమంలో శిక్షణకు హాజరైన వారికి అత్యవసర పరిస్థితుల్లో రక్తస్రావం జరగకుండా ఎలా కాపాడాలి అనే అంశాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ జిల్లా కో ఆర్డినేటర్ రాజు నాయక్ మాట్లాడుతూ దాదాపు 30మందికి ప్రథమ చికిత్సపై శిక్షణ పొందినట్లు తెలిపారు.

### 24న పాణ్యం సిమెంట్ కార్మికుల ధర్నాను

# జయప్రదం చేయండి



**బేతంచెర్ల మేజర్ న్యూస్ :** బేతంచెర్ల మండల పరిధిలోని పాణ్యం సిమెంట్ కార్మికుల న్యాయమైన డిమాండ్ ల పరిష్కరం కోసం ఈ నెల 24వ తేదీన ఫ్యాక్టరీ గేట్ వద్ద ధర్నా చేస్తున్నట్లు కార్మికుల యూనియన్ జనరల్ సెక్రటరీ మోజేష్ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల నుండి పర్మినెంట్ ఉద్యోగుల కు ఉద్యోగబద్రత కల్పించకుండా , జీతాలు ఇవ్వకుండా, లేబర్ చట్టం ప్రకారం పి.ఎఫ్ చెల్లించకుండా యాజమాన్యం తీవ్ర ఇబ్బందులకు గురిచేశారని అన్నారు. న్యాయమైన డిమాండ్ ల పరిష్కరం కోసం ఫ్యాక్టరీ యాజమాన్యానికి సోమవారం సమ్మె నోటీస్ ఇచ్చినట్లు యూనియన్ నాయకులు తెలిపారు.వారంలోపు డిమాండ్ లను పరిష్కరించకపోతే ఈ నెల 24న ధర్నాను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు రామాంజనేయులు, రామసుబ్బయ్య,సి. నాయుడు, అసిఫ్, శేఖర్, గొల్ల సుబ్బయ్య,శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళను వివస్త్రని చేసి కొడితే కేసు తప్పుదోవ పడుతుంది

### ★ మాజీ కౌన్సిలర్ కోనేరు


గోవిందమ్మను పరామర్శిస్తున్న కోనేరు

**ఎమ్మిగనూరు, మేజర్‌న్యూస్ :** పెద్దకడుబూరు మండలం కలుకుంట్ల గ్రామంలో దళిత గోవిందమ్మను వందల మంది కలసి మ హిళ అని చూడకుండా అమానుషంగా వివస్రను చేసి చెట్టుకు కట్టెసి కొడితే కేవలం 10 మందిపై కేసును తూతూ మంత్రంగా ఎందుకు పోలీసులు కట్టీనట్లు అర్థం కావడం లేదని ఎమ్మిగనూరు మున్సిపల్ మాజీ కౌన్సిలర్ కోనేరు నాగేంద్రప్రసాద్ ఆరోపించారు. సోమవారం గోవిందమ్మను ఎమ్మిగనూరు ప్రభుత్వం వైద్యశాలలో పరమార్శించారు. ఈ సందర్భంగా అయన మాట్టాడుతూ దళిత మహిళను కులంపేరుతో దూసించడమే కాక వివస్త్రను చెయ్యడం అక్కడికి చేరుకున్న పోలీసులు గోవిందమ్మను అలానే జీపులో చికిత్స నిమిత్తం ఎమ్మిగనూరుకు తరలించిన మాట వాస్తవం కాదా అలాంటప్పుడు పోలీసులు కేవలం 10 మందిపై ఆమెను కొట్టి , కులం పేరుతో దూసించినట్టు కేసు నమోదు చెయ్యడం ఏంటన్నారు. ఎఫ్ఐఆర్‌లో తక్షణం సెక్షన్లు మార్చి ఉన్న విషయంపై కేసు నమోదు చెయ్యాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపేంద్ర, శ్రీరంగా, బెస్తా వీరేష్, కురువ నాగరాజు, కడివెళ్ల, గిరిజ ప్రసాద్, మాల గోపి తదితరులు పాల్గొన్నారు.

## క్రైమ్ స్పాట్

# అనారోగ్యంతో వైసీపీ నాయకుడు మృతి



**వెల్దుర్తి రూరల్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని చెరుకులపాడు గ్రామానికి చెందిన బత్తిని ఎల్లప్ప కుమారుడు వైసిపి గ్రామ నాయకుడు బత్తిని పెద్ద ఆంజనేయులు 64 అనారోగ్యంతో సోమవారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. వివరాల్లోకి వెళితే చెరుకులపాడు మాజీ ఎంపీటీసీ బత్తిని మల్లయ్య తమ్ముడు బత్తిని పెద్ద ఆంజనేయులు మృతి చెందాడన్న విషయాన్ని తెలుసుకొని రాష్ట్ర వైకాపా ప్రధాన కార్యదర్శి కే. ప్రదీప్ కుమార్ రెడ్డి, పత్తికొండ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి, క్రిష్ణగిరి ఎంపీపీ డాక్టర్ కే. వెంకట్రామిరెడ్డి, మృతుని కుటుంబానికి ఫోను ద్వారా తమ ప్రగాఢ సానుభూతిని కుటుంబ సభ్యులకు తెలియజేశారు. మృతునికి గత కొన్ని సంవత్సరాల క్రితమే భార్య యాక్సిడెంట్ లో మరణించడం పాఠకులకు తెలిసిందే, మృతునికి ముగ్గురు కూతుళ్లు ఉన్నారు, వారికి వివాహం అయినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

# టీడీపీ నాయకుని మృతి పట్ల సంతాపం



**డోన్ రూరల్ మేజర్ న్యూస్:** అనారోగ్యంతో మరణించిన టీడీపీ నాయకుడు జీవన్ రావు మృతి పట్ల టీడీపీ యువనాయకుడు ధర్మారం గౌతమ్ రెడ్డి,పట్టణ టిడిపి అధ్యక్షుడు సీఎం శ్రీనివాసులు సంతాపం తెలిపారు. శుక్రవారం జీవన్ భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగు యువత అధ్యక్షుడు చనుగొండ్ల కాశీ,ఎర్రిస్వామి గౌడ్,పాతపేట చంద్ర తదితరులు పాల్గొన్నారు.

# రైలు కింద పడి వ్యక్తి మృతి

**కోసిగి, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన కోసిగిలో రైల్వేగేటు సమీపంలో రైలుకింద పడి వ్యక్తి చనిపోయారు. మధ్యాహ్నం సమయంలో తుంగభద్ర నుండి కోసిగికి వస్తున్న గూడ్స్‌కింద పడి ఆత్మహత్య చేసుకున్నట్లు సమాచారం. అయితే ఆవ్యక్తి కోసిగి గ్రామానికి చెందిన వ్యక్తిగా స్థానికులు చర్చించుకుంటున్నారు. రైల్వే పోలీసులు బాడీని పోస్టుమార్టంకు తరలించి కేసునమోదు చేసినట్లు తెలిపారు.

# అప్పుల బాధ తాళలేక యువకుడు ఆత్మహత్య



**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** నగరంలోని ఎన్.ఆర్.పేటలో నివాసముంటున్న పృధ్వీరాజ్(24) అనే యువకుడు బస్టాండు సమీపంలోని ఓ లాడ్జిలో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఎన్.ఆర్.పేటలో నివాసముంటున్న రామక్రిష్ణ కుమారుడు పృధ్వీరాజ్ జల్సాలకు అలవాటు పడి అధికంగా అప్పులు చేశాడు. వాటిని తీర్చేందుకు అవకాశం లేకపోవడంతో సోమవారం తెల్లవారుజామున కొత్తబస్టాండు సమీపంలోని షైన్ లాడ్జిలో ఓ రూమ్‌ను అద్దెకు తీసుకొని ఆ రూమ్‌లో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. దీంతో లాడ్జి యజమాన్యం తలుపులు పగులగొట్టి చూసి స్థానిక పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఎస్ఐ సమీర్‌బాష సంఘటన స్థలాన్ని పరిశీలించారు. బంధువుల ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసుల కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# ఫిరోజ్‌పై దాడి హేయమైన చర్య


సమావేశంలో మాట్లాడుతున్న పుల్లన్న

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్‌పై దాడి హేయమైన చర్య అని నంద్యాల మాదిగ అడ్వకేట్స్ అసోసియేషన్ సభ్యులు సోమవారం ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి కాకరవాడ పుల్లన్న మాట్లాడుతూ నంద్యాల నియోజకవర్గ ప్రజల అభివృద్ధికై నిరంతరం పాటు పడుతున్న కుటుంబం మంత్రి ఫరూక్ కుటుంబమేనన్నారు. అలాంటి కుటుంబ వారసుడైన మంత్రి ఫరూక్ కుమారుడు ఫిరోజ్ పై దాడి చేయడం సరైన పద్ధతి కాదన్నారు. ఆయనకు తమ పూర్తి మద్దతు ఉంటుందన్నారు. ఇలాంటి చర్యలను అన్యాయాలను ఎదుర్కోవడానికి మాదిగ అడ్వకేట్స్ అసోసియేషన్ ముందుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్స్ గౌరవ అధ్యక్షులు గజ్జల శ్రీనివాసులు, అధ్యక్షులు వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు జీవన్ రాజ్, జాయింట్ సెక్రటరీ శ్రీనివాసులు, బిజినివేముల శ్రీనివాసులు, వంకిరి రామచంద్రుడు, సుబ్బలక్ష్మి, మహేష్, మధు, కాశన్న , జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
మంగళవారం | 17 సెప్టెంబర్ 2024

## ఘనంగా సంజమ్మ అవ్వ ఆరాధన మహోత్సవం



**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** మండలంలోని నన్నూరు గ్రామంలో సోమవారం నాడు సంజమ్మ అవ్వ ఆరాధన మహోత్సవం నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అవ్వ సమాధి వద్ద భక్తులు ప్రత్యేక పూజలను ఉదయం నుండి సాయంత్రం వరకు నిర్వహించారు. ఆరాధన సందర్భంగా భజన కార్యక్రమం చేపట్టారు. భక్తులకు తీర్థ ప్రసాదాల అనంతరం అన్నప్రసాదం కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఏడాది అవ్వ ఆరాధన మహోత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని నిర్వాహకులు వెల్లడించారు. ఈకార్యక్రమం లో నన్నూరు పూడిచెర్ల భైరాపురం లొద్దిపల్లె తదితరగ్రామల ప్రజలు పాల్గొన్నారు

## ఏపీ విబిఎస్ స్టేట్ జాయింట్ సెక్రెటరీగా మోహన్



**ఓర్వకల్లు మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ వాల్మీకి బోయ సంఘం స్టేట్ జాయింట్ సెక్రటరీగా ఓర్వకల్లు మండలం హెచ్ కొట్టాల గ్రామానికి చెందిన బసినేని మోహన్ ఏబీవీపీఎస్ రాష్ట్ర కమిటీ నియమించినట్లు సోమవారం బసినేని మోహన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు విక్రం నాయుడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి క్రాంతి నాయుడు రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి జక్కుల శ్రీనివాసరావు రాష్ట్ర వాల్మీకి సహోదరులకు ప్రత్యేకకృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకంతో ఇచ్చిన పదవికి న్యాయం చేస్తూ బోయలను ఎస్టీ జాబితాలో చేర్చడం కోసం తమ వంతు కృషి చేస్తానని తెలిపారు.

## వరద బాధితుల కోసం చెక్కు అందజేత

**కల్లూరు, మేజర్‌న్యూస్:** వరద బాధితుల సహాయర్థం పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డికి కల్లూరు మండలం పుసులూరు టీడీపీ సీనియర్ నాయకులు ప్రభాకర్‌రెడ్డి సోమవారం రూ.1,23,456 చెక్కును అందజేశారు. అదే విధంగా పెద్దటేకూరు గ్రామ సర్పంచ్ జగన్నాథం, వెంకటేశ్వర్లు, యాగంటయ్య, గ్రామ ముఖ్య నాయకుల ఆధ్వర్యంలో రూ.26వేలు, పాణ్యం మండలం నుంచి రూ.2.78లక్షల నగదును అందజేశారు.



చెక్కు అందజేస్తున్న దృశ్యం

## గణేష్ లడ్డు వేలం పాట

**కల్లూరు, మేజర్‌న్యూస్:** కల్లూరు అర్బన్ 31వవార్డు స్వామినగర్‌లోని బాలగణేష్ ఉత్సవ కమిటీ లడ్డు రికార్డు ధర పలికింది. ఏ.అనురాధ బాల గణేష్ ఉత్సవ కమిటీ లడ్డును రూ.70వేలకు సొంతం చేసుకున్నారు. ఈ సందర్భంగా బాలగణేష్ ఉత్సబ కమిటీ అధ్యక్షుడు కె.విశ్వరూపాచారి మాట్లాడుతూ ఈ డబ్బులు వచ్చే సంవత్సరం వినాయక ఉత్సవ కార్యక్రమాలకు వినియోగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బాలగణేష్ ఉత్సవ కమిటీ సలహాదారు మహేశ్వర ఆచారి, ప్రెసిడెంట్‌భాస్కర్, ప్రధాన కార్యదర్శి ఏ.రాముడు, ప్రసాద్, గుణంపల్లి శ్రీనివాసరెడ్డి, అభి, బాష, మౌనేష్, భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

## నేటి నుంచి మధ్యాహ్న భోజన కార్మికులకు శిక్షణ

**కర్నూలు ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** జిల్లాలో 1,433పాఠశాలల సీసీహెచ్‌లకు ఈ నెల 17వతేదీ నుంచి 21వతేదీ వరకు 5రోజులపాటు మాపింగ్ చేసిన పాఠశాలలో శిక్షణ ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారని డీఈవో సోమవారం ఒక ప్రకటనలో తలిపారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం పథకంపై భోజన కార్మికులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించడానికి ప్రభుత్వం తీసుకటంటన్న చర్యలను క్షేత్రస్థాయిలో విజయవంతం అయ్యేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేయాలన్నారు.

## హాలహర్వి సమస్యలను ఎంపీ నాగరాజు దృష్టికి



ఎంపి నాగరాజుకు సమస్యలను విస్తరిస్తున్న సర్పంచ్ మల్లికార్జున

**హాలహర్వి, మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన హాలహర్వి గ్రామంలో నెలకొన్న సమస్యలపై స్పందించి నిధులు ఇవ్వాలని కర్నూల్ ఎంపి పంచలింగాల నాగరాజును కోరినట్లు సర్పంచ్ మల్లికార్జున తెలిపారు. సోమవారం కర్నూల్ లో ఎంపీ నివాసంలో వారిని కలిసి గ్రామంలో కొత్తూరు నుండి ఊరువంక వరకు డ్రైనేజీ సమస్య ఉందని ఊరు లోకి నీరు రాకుండా చేయాలని వంకలో కంపతొలగించడం, బస్టాండ్ నిర్మాణం,ఎస్సీ కాలనీలో అంబేద్కర్ భవన్ నిర్మాణం పలు ప్రధానమైన సమస్యలు ఎంపి నాగరాజుకు వివరించడం జరిగిందన్నారు. దానికి స్పందించిన ఎంపీ నాగరాజు పార్లమెంట్ త్వరలో శీతాకాల సమావేశాలు జరుగుతాయని నిధులు మంజురు అయితే తప్పకుండా హాలహర్వి కి నిధులు మంజూరు చేసి అభివృద్ధి కి పాటుపడతానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో టీడీపీ సీనియర్ నాయకులు నరసప్ప, తిమయ్య, నాగరాజు, రామదాసు,కొరువప్ప, రంగముని,సవారి,మల్ల రుద్ర పాల్గొన్నారు.

# నేడు బుట్టా గోనెగండ్ల మండల పర్యటన

### ★ దెబ్బతిన్న పంటలు పరిశీలన

**ఎమ్మిగనూరు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** ఇటీవల భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటపొలాలను పరిశీలంచడానికి ఎమ్మిగనూరు వైకాపా ఇంచార్జ్ బుట్టారేణుక గోనెగ ండ్ల మండలంలో పర్యటించనున్నట్టు వైకాపా కార్యలయం సమాచారం అందించింది. కర్నూలు నుండి ఉదయం 10 గంటలకు వేముగోడు, పుట్టపాశం, హంద్రికైరవాడి గ్రామల్లో రైతుల పంటలను ఆమె పరిశీలించి రైతులకు అండగా నిలవనున్నారు.



సోమన్నను పరమార్శివస్తున్న బుట్టా దంపతులు

**మైనార్టీలకు మిలాదునభి శుభాకాంక్షలు తెలిపిన బుట్టా, ఎర్రకోటలు**



ఎమ్మిగనూరు ముస్లీం మైనార్టీలకు మిలాదునభి పర్వదిన శుభాకాంక్షలను మాజీ ఎంపి, బుట్టా రేణుక దంపతులు, మాజీ ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడిలు తెలిపారు. సోమవారం విడివిడిగా మైనార్టీ సోదరులకు ఈద్ ముభారక్ అని తిలియజేశారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

**మాచాని సోమన్నను పరమార్శించిన బుట్టా దంపతులు**

మదుమేహం వచ్చిందని అయిన గ్రహించక అదుపుతప్పి కింద పడిపోవడంతో కాలుకు చికిత్స జరిగిన వైకాపా నాయకులు మాచాని సోమన్నను సోమవారం బుట్టా దంపతులు ఆయన ఇంటికెళ్లి పరమార్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. వారి వెంట మాజీ రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్ మాచాని వెంకటేష్ పాల్గొన్నారు.

# దాడులు చేయడం మంచి పద్ధతి కాదు

### – టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఫిరోజ్





మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎన్ఎండి ఫిరోజ్

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాలలో తనపై జరిగిన దాడి యత్నం సంఘటన దురదృష్టకరమని, ఇలాంటి సంఘటనలను మా కుటుంబం కాని పట్టణ ప్రజలు కాని సహించరని రాష్ట్ర మంత్రి ఫరూక్ తనయుడు, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ అన్నారు. తనపై జరిగిన దాడిపైన సోమవారం రాజ్ థియేటర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జనసేన అధినేఉత డిప్యూటీ సీఎం జన్మదినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో టీడీపీలోని మరో వర్గానికి చెందిన తమ నాయకుడి ఫోటో లేదని తనకు పదేపదే ఫోన్ చేస్తూ బెదిరింపులకు దిగారని తెలిపారు. ఆఫీస్ నుంచి సాయంత్రం తాను బయటకు వెళ్తున్న సందర్భంగా ఎం ఆర్ అనే వ్యక్తి వాహనాన్ని ఆపి దాడికి ప్రయత్నించగా అక్కడున్న తమ అనుచరులు అడ్డుకున్నారన్నారు. నంద్యాల ప్రశాంత వాతావరణం కలిగిన పట్టణంలో ఇలాంటి సంఘటనలకు తావులేదని తనకు సంబంధం లేని విషయాల్లో నన్ను లాగొద్దని ఫిరోజ్ అన్నారు. ఏమైనా ఉంటే ఆఫీస్ వద్దకు రమ్మన్నానని, ఫ్లెక్సీలో నాయకుడి ఫోటో లేకుంటే నాకు సంబంధం ఏమిటని అది టీడీపీ కార్యక్రమం కూడా కాదన్నారు. జనసేనకు సంబంధించిన కార్యక్రమం వాళ్ళ నాయకుడి ఫోటో ఫ్లెక్సీలో లేకుంటే నాపై దాడి చేస్తారా అని ప్రశ్నించారు. గ్రామాల్లో గ్రూపులు సహజమని రాజకీయాల్లో ఉండగా తన గ్రూపును కాపాడుకోవాల్సిన బాధ్యత తమపై ఉంటుందన్నారు. అంతమాత్రాన దాన్ని వ్యక్తిగతంగా తీసుకుని దాడులకు పాల్పడడం సరైంది కాదన్నారు. అనవసరంగా నంద్యాలలో ప్రశాంత వాతావరణాన్ని చెడగొట్టవద్దన్నారు. రౌడీయిజాన్ని ఫ్యాక్షనిజాన్ని నంద్యాల ప్రజలు ప్రోత్సహించరన్నారు. దాడి చేసిన వారిని పోలీసులు పట్టుకుని విచారిస్తున్నారని ఆయన తెలిపారు.

### సెపక్ తక్రా బీచ్ క్రీడాకారుడు మధుకు

# రూ.10 వేలు ఆర్థికసాయం అందించిన ఎమ్మెల్యే విరుపాక్షి



క్రీడాకారుడు మధు కు 10వేలు అందిస్తున్న విరుపాక్షి

**ఆలూరు, మేజర్ న్యూస్ :** సేపక్ తక్రా ఛాంపియన్ షిప్ బీచ్ అంతర్జాతీయ పోటీలకు ఎంపికైన ఆలూరు పట్టణానికి చెందిన గోబి బసవరాజు కుమారుడు కురువ మధుకు ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి ఖర్చులకు 10 వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా సోమవారం చిప్పగిరిలో ఎమ్మెల్యే విరుపాక్షి నివాసంలో క్రీడాకారుడు మధు కు కు వైసిపి నాయకులు ఎల్లార్తి గిరి,మండల కో కన్వీనర్ అరికెర వీరేష్,బసవరాజు, రాజు,లింగ లు ఆధ్వర్యంలో 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గం నుండి అంతర్జాతీయ సేపక్ తక్ర బీచ్ ఛాంపియన్ షిప్ పోటీలకు ఎంపిక కావడం గర్వకారణం అని ఇటువంటి పేద క్రీడాకారులుకు ప్రతి ఒక్కరు తోడ్పాటు అందించాలని అన్నారు.కార్యక్రమంలో కురువ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు లారీ సరుకుల పంపిణీ

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల పట్టణంలోని ఎన్‌జిఓ కాలనీలో ఉన్న గురు రాఘవేంద్ర విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ దస్తగిరిరెడ్డి సారధ్యంలో గురురాఘవేంద్ర బ్యాంకింగ్ కోచింగ్ సెంటర్, శ్రీగురురాజ ఇంగ్లీష్ మీడియం పాఠశాల సంయుక్త నిర్వహణ లో విజయవాడ నగరంలో వరద బాధితులకు మా సంస్థల తరపున మంగళవారం సహాయం చేస్తున్నట్లు దస్తగిరిరెడ్డి తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మా విద్యాసంస్థల తరపున విజయవాడ నగర వరద బాధితుల సహాయార్థం ఒక్కొక్క కుటుంబానికి 10కేజీల బియ్యం చొప్పున వెయ్యి కుటుంబాలకు మా సంస్థల సిబ్బంది పంపిణీ చేస్తారు. ఈసహాయ నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.2,50,000లు నగదును చెక్కు రూపంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు అందజేయబడును. ఈకార్యక్రమంలో రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి, న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో డైరెక్టర్లు మౌలాలిరెడ్డి, షేక్షావలిరెడ్డిలు పాల్గొన్నారు. ఈసందర్భంగాఈ వారు మాట్లాడుతూ తోటి వారికి సహాయం చేయాలని సేవా దృక్పథంతో మా వంతుగా ఈ చిరు సహాయాన్ని అందిస్తున్నట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రామకృష్ణారెడ్డి, డాక్టర్ రవికృష్ణ పాల్గొన్నారు.



వరద బాధితులకు సరుకులను పంపుతున్న దస్తగిరిరెడ్డి

# ఘనంగా మహ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలు

## – ఆసర్ మసీద్‌లో ప్రవక్త కేశదర్శనం చేసుకున్న భక్తులు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** మహ్మద్ ప్రవక్త జన్మదినాన్ని మిలాద్ -ఉన్,-నబి పర్వదినంగా ముస్లీం సోదరులు జరుపుకోవడం జరుగుతుందని, ప్రవక్త బోదనలను ఆనుసరించి ఆయన మార్గంలో నడవాలని ఆయనను స్మరించుకొని జన్మదిన వేడుకలను ఘనంగ నిర్వహించుకోవడం జరిగిందని ముత్తపల్లి హాజి రహంతుల్లా, అసార్ సయ్యద్ మాలిక్, హాజి సుల్తాన్‌లు అన్నారు. సోమవారం పట్టణంలోని ఆసార్ మసీదులో మహ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలను ఆసర్ మసీద్‌లో ఘంనగా నిర్వహించి, ప్రవక్త కేశదర్శన భాగ్యాన్ని భక్తులకు కల్పించారు. ఈ సందర్భంగా మత పెద్దలు మాట్లాడుతూ మహ్మద్ ప్రవక్త శాంతి, ధర్మం, న్యాయం , అహింస మార్గాలలో నడవాలని ప్రజలకు సూచించడం జరిగిందన్నారు. ప్రజలందరూ ఆయన బోధనలు విని సన్మార్గంలో నడవాలన్నదే ప్రవక్త ఆకాంక్ష అని అన్నారు. ప్రతి ఒక్కరు మహ్మద్ ప్రవక్త సూచించిన మార్గంలో నడవాలని అన్నారు. జన్మదిన వేడుకల సందర్భంగా భక్తులకు


ఆసర్ మసీద్‌లో మహ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న మత పెద్దలు

అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆసార్ మసీద్ కమిటి పెద్దలు ఖదీర్, సలాంబాష, సొసైటి హాజి ఖాదర్, గౌస్‌పీరా, మహ్మద్ గౌస్ మౌలాన, ఖలీద్ మౌలాన, సజ్జద్ కలిముల్లా, హాజి మాలిక్, అమ్రుల్లా హబీబ్, దస్తగిరి, పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్సాహంగా మిలాద్ ఉన్ నబీ వేడుకలు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల పట్టణంలోని మంజుపీర్ దర్గా ఏర్పాటు చేసిన ర్యాలీలో నంద్యాల జిల్లా టీడీఈ ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, దర్గా పెద్దలు ర్యాలీలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఫిరోజ్ మాట్లాడుతూ ఎంతో పవిత్రమైన ఈ పండుగను ముస్లిం హిందూ అనే బేదాభిప్రాయం లేకుండా అందరూ కలిసి జరుపుకుంటారని ఈ పండుగకు గొప్పతనాన్ని వివరించారు. అందరూ ఆయురారోగ్యాలతో కలిసిమెలసి ఉండాలని అన్నారు. ర్యాలీ అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం పట్టణ అధ్యక్షుడు మనియార్ ఖలీల్, 11వ వార్డు టీడీపీ ఇన్‌చార్జి అఫ్జల్, మంజుపీర్ దర్గా పెద్దలు, సభ్యులు పాల్గొన్నారు.


మిలాద్ ఉన్ నబీ ర్యాలీలో పాల్గొన్న ఫిరోజ్

# ఘనంగా ఈద్‌మిలాన్ వేడుకలు


జెండాను ఊరేగింపుగా తీసుకెళుతున్న దృశ్యం

**కోసిగి మేజర్‌న్యూస్:** కోసిగి మండలంలో మిలాన్‌ఈద్ వేడుకలను ముస్లింలు ఘనంగా జరుపుకున్నారు. కోసిగి, సాతనూరు, అర్లబండ, కందుకూరు గ్రామాలతోపాటు మరికొన్ని గ్రామాలలో ఈవేడుకలను జరుపుకోవడం జరిగింది. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు కోసిగి, సాతనూరు గ్రామాలలో అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. అనంతరం సాయంత్రం ముస్లిం యవకులు మతపెద్దల ఆధ్వర్యంలో పవిత్రమైన జెండాను ఊరేగింపుగా గ్రామ పురవీధులగుండా తీసుకెళ్ళి భక్తిశ్రద్ధలతో పాటలను చేపట్టడం జరిగింది. అలాగే ముస్లిం మత గురువులు ప్రతి ఒక్కరు మహ్మద్ ప్రవక్త అడుగుజాడల్లో నడువాలన్నారు. ఆయన పుట్టిన వేడుకలను జరుపుకోవడం సంతోషకరమని ప్రతి ముస్లిం ఆయన్నే ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మతపెద్దలు, యువకులు పాల్గొన్నారు.

# ఘనంగా మిలాద్ ఉన్ నబీ వేడుకలు


ర్యాలీలో పాల్గొన్న ముస్లీం మత పెద్దలు

**బనగానపల్లె, మేజర్‌న్యూస్ :** మహమ్మద్ ప్రవక్త జన్మదినంగా భావించే మిలాద్ ఉన్ – నబీ వేడుకలను బనగానపల్లెలో ఘనంగా నిర్వహించారు. అల్లాహ్ తరువాత ముస్లీంలు అత్యదికంగా గౌరవించేది మహమ్మద్ ప్రవక్తనే అందుకే ఇస్లాంలో ఆయనకు అంత గౌరవం ప్రవక్త అనుసరించిన జీవనశైలిని ముస్లీంలు ఆచరిస్తుంటారని అబ్దుల్ హుసేన్ సాహేబ్ ఖాద్రీ అన్నారు. బనగానపల్లె పట్టణంలోని పెట్రోల్‌బంకు కూడలి నందు ప్రధాన వీధులలో భారీ ర్యాలీతో బయలుదేరిన ముస్లీం సోదరులు ఈ సందర్భంగా మత గురువు అబ్జలాల్ హుసేన్ ఖాద్రీ మాట్లాడుతూ మిలాద్ ఉన్ – నబీ పండుగ సందర్భంగా మహమ్మద్ ప్రవక్త అడుగు జాడల్లో నడవాలని అయితే ముస్లీంలు మహమ్మద్ ప్రవక్తపై భక్తితో మిలాద్ ఉన్ నబీ పండుగగా ఆయన జన్మదినాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించుకుంటారని ఇస్లామిక్ క్యాలెండర్ ప్రకారం రబీఉల్ అవ్వల్ 12వ రోజు అంటే సెప్టెంబర్ 16న మహమ్మద్ ప్రవక్త పుట్టిన రోజు జరుపుకుటారని ప్రపంచంలో శాంతిపూర్వక మానవ సమాజాన్ని నెలకొప్పేందుకు తన జీవితాన్ని అంకితం చేసిన కారణజన్ముడు మహమ్మద్ ప్రవక్త అని తెలిపారు. ఈ వేడుక సందర్భంగా మతసామరస్యాన్ని చాటుతూ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు బిస్కెట్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లీం మత పెద్దలు పాల్గొన్నారు.

# ఘనంగా మిలాదున్ నబీ వేడుకలు

**వెలుగోడు, మేజర్ న్యూస్ :** స్థానిక ఆసార్ పేట లోని ఆసార్ షరీఫ్ నందు సోమవారం మిలాదున్ నబీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆసార్ షరీఫ్ నిర్వాహకుడు ఆసార్ వజీర్ మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త నబి రసూలుల్లా (సొల్లెల్లహు అలైహి వసల్లం) జీవితం సమస్త మానవాళికి ఆదర్శం అన్నారు. అనంతరం మహమ్మద్ ప్రవక్త కేశరమును భక్తులందరికీ దర్శనాన్ని కలిగించారు. ఈ కార్యక్రమంలో అసార్ బ్రుహనుద్దీన్, ఆసార్ రఫీ, ఆసార్ కాజా మొద్దీన్, ఆసార్ ఇనాయతుల్లా, భక్తులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు,


మహమ్మద్ ప్రవక్త కేశరమును చూపుతున్న ఆసార్ కాజా మొద్దిన్

# ప్రేమ, శాంతి చిహ్నామే మహమ్మద్ ప్రవక్త మార్గం

## – ఎమ్మెల్యే గిత్త జయసూర్య


ఎమ్మెల్యేను సన్మానిస్తున్న ముస్లిం నాయకులు

**జూపాడుబంగ్లా, మేజర్‌న్యూస్ :** మహమ్మద్ ప్రవక్త బోధించినది ప్రేమ, శాంతి, సహనము ఆయన బోధనలో సారాంశమని ఎమ్మెల్యే గిత్త జయసూర్య అన్నారు. సోమవారం మండల పరిధిలోని మండ్లెం గ్రామంలో మహమ్మద్ ప్రవక్త జన్మదిన మిలాన్ నబీ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మజీద్, దస్తగిరి స్వామి దర్గాలో ప్రార్థనలు చేశారు. ఆయన మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త ప్రతి మనిషి ప్రేమ, శాంతి, సహనం, సన్మార్గాల్లో నడుచుకోవడమే మహమ్మద్ ప్రవక్త బోధనల ఉద్దేశ్యమని ఆయన అన్నారు. గోరే సాహెబ్ ఎమ్మెల్యేకు మహమ్మద్ ప్రవక్త గురించి 14 సంవత్సరాల క్రితం నుంచి ఉన్న మహమ్మద్ ప్రవక్త యొక్క వంశం అనవాళ్ళను ఎమ్మెల్యేకు చూపిస్తూ ఆయన గొప్పలను ఎమ్మెల్యేకు వివరించారు. అనంతరం మజీదు, దర్గా సిబ్బంది ఆధ్వర్యంలో గిత్త జయసూర్యకు దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. దస్తగిరి స్వామి దర్గా పీఠాధిపతి సర్దార్ సాహెబ్‌ను కలసి మిలాన్ నబీ శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే వెంట టీడీపీ నాయకులు సురేంద్రారెడ్డి, మండల కన్వీనర్ కడియం వెంకటేశ్వర్లు యాదవ్, టీడీపీ సీనియర్ నాయకులు మోహన్‌రెడ్డి, జంగాల పెద్దన్న, రమణారెడ్డి, హనుమంత్‌రెడ్డి, స్వాములు, తిరుపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఈద్ మిలాదున్ నబీ వేడుకలు


ర్యాలీ నిర్వహిస్తున్న ముస్లీం సోదరులు

**ఆస్పరి, మేజర్ న్యూస్ :** మహ్మద్ ప్రవక్త జన్మదినాన్ని ప్రత్యేక పండుగగా ముస్లీంలు జరపడం ఆనవాయితీగా వస్తుంది. దయా ప్రేమ జాలి కరుణామయుడు దాన ధర్మాలకు ప్రతి రూపమే మహ్మద్ ప్రవక్త అని కొనియాడారు. సోమవారం ముస్లీం సోదరులు మిలాడినబీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లీంలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి మత పెద్దల ఆధ్వర్యంలో జెండాను గ్రామ పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. అనంతరం ముస్లీం మత పెద్దలు ఖురాన్ ఆవశ్యకతను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలీ అన్వర్ తన్వీర్, మదర్సా, ఇస్మాయిల్, ఖాదర్, గౌస్, రసూల్, మాబు, మహబూబ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రవక్త జీవితం శాంతి సందేశం..!



**ఎమ్మిగనూరుటౌన్, మేజర్‌న్యూస్ :** మహమ్మద్ ప్రవక్త ఇచ్చిన సందేశం వల్ల ప్రపంచ వ్యాప్తంగా శాంతి నెలకొందని, ప్రవక్త అనేక మంచి మాటలు, మార్గాలు చూపారని, ఆయన చూపిన శాంతి మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలని ముస్లిం మత పెద్దలు పేర్కొన్నారు. సోమవారం మహమ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకొని మిలాద్ ఉన్ నబీ వేడుకలు ముస్లింలు ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని అన్ని మసీదుల్లో ప్రత్యేక ప్రార్ధనలు చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక జామియా మసీదు నుండి ముస్లిం సోదరులు జెండా చేతపట్టి నారే తగ్బీర్ అల్లాహు అక్బర్ అనే నిదానాలు చేస్తూ ప్రదర్శనలు నిర్వహించారు. జామియా మసీదు నుండి ఖునీ పంజా మైదానం, సున్నం బట్టి మసీద్, గోనెగండ్ల రోడ్డు, ఆఫీస్ మసీద్, గాంధీ సర్కిల్ సోమప్ప సర్కిల్ మీదుగా తిరిగి జామియా మసీదు వరకు శాంతి ర్యాలీ నిర్వహించారు. మహమ్మద్ ప్రవక్త గీతాలను పాడుకుంటూ ఊరేగింపుగా బయలుదేరారు. ఈ సందర్భంగా మత పెద్దలు ఖాసీం బేగ్, మహబూబ్ జిలానీ, సాబీర్, బందే నవాజ్, తురేగల్ నజీర్ అహమ్మద్, రసూల్, వహిద్, మహబూబ్, రహీమ్ తదితరులు మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త బోధన, ఆయన మార్గం, చూపిన దాతృత్వం, కరుణ, ధార్మిక

- మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు, భారీ శాంతి ర్యాలీ చేసిన ముస్లింలు
- ఘనంగా మిలాద్ ఉన్ నబీ వేడుకలు





చింతన, సర్వ మానవ మానవత్వం, ఐక్యమత భావన మానవాళికి అనుసరణీయం అని పేర్కొన్నారు. మహమ్మద్ ప్రవక్త ఔతన్యాన్ని గొప్పతనాన్ని వారు కొనియాడారు. తోటి వారిని సాయం చేయాలని, ఆపదలో ఉన్న వారిని ఆదుకోవాలని ముస్లిం పెద్దలు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు సోదర భావంతో కలిసి మెలిసి జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా మసీదుల పెద్దలు, ముస్లిం తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్య మెరుగుకు చర్యలు తీసుకోండి



**చాగలమర్రి ,మేజర్ న్యూస్ :** గ్రామాల్లో పారిశుద్ధ్య మెరుగుకు,మంచి నీటి ట్యాంకుల క్లోరినేషన్ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఆదేశించారు.ఆదివారం మండలంలోని తోడేండ్లపల్లె,మల్లెవేముల గ్రామాల్లో విషజ్వరాలు ప్రబలంతో ఆ గ్రామాల్లో పర్యటించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రెండు గ్రామాలలో సుమారు 20 దాకా విష జ్వరాలు నమోదయ్యాయన్నారు.సీజనల్వ్యాధులు గల గ్రామాలలో ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయిస్తామన్నారు.సీజనల్ వ్యాధుల లక్షణాలు కలవారు సంబంధిత వైద్య సిబ్బంది దృష్టికి తీసుకెళ్ళి వారి సూచనలు,సలహాలు పాటించాలన్నారు.విష జ్వరాలు తగ్గే వరకు వైద్య చికిత్సలు చేబడుతామన్నారు.కార్యక్రమంలో జిల్లా సహాయ మలేరియా అధికారి వరప్రసాద్ రెడ్డి,సబ్యూనిట్ అధికారి శివచంద్రారెడ్డి,ఆరోగ్య విస్తరణ అధికారి సుబ్బరాయుడు,వైద్యులు శివమోహన్, ఎంపీడీఓ మహబూబ్ దౌలా,ఈఓఆర్డి తాహీర్హుసేన్,పంచాయితీ కారదర్సులు దాసు,ఆదినారాయణ,ప్రదీప్,లీలావతి,వైద్య,ఆరోగ్య సిబ్బంది,సచివాలయాల సిబ్బంది,ఆశా కార్యకర్తలు,టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# ఆళ్లగడ్డలో నేటి నుండి 23 వరకు భాగవత సప్తాహం

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఆళ్ళగడ్డ పట్టణంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం (శ్రీఅమృతలింగేశ్వర స్వామి దేవస్థానం) నందు తి తి దే హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో పోతన మహాకవి విరచితమైన శ్రీమద్భాగవతం సప్తహం కార్యక్రమం జరగనున్నట్లు తితిదే హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూల్ జిల్లా శాఖ కార్వనిర్వాకులు డా. మల్లు వెంకట రెడ్డి,జిల్లా ధర్మప్రచార మండలి సభ్యులు టీవీ వీరాంజనేయరావులు తెలిపారు. స్థానిక వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఎందుకు సంబంధించిన కరపత్రాలను సోమవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశ్రాంత తెలుగు అధ్యాపకులు, గండపెండేర సత్కార గ్రహీత,సరసకవి, ఉపన్యాస కోకిల, డాక్టర్ వైష్ణవ వేంకట రమణ మూర్తిచే మంగళవారం నుండి సోమవారం వరకు శ్రీమద్భాగవత ప్రవచన సప్తాహం జరుగు తుందన్నారు. సాయంత్రం 5-00 గంటలకు ఆర్.టి.సి.బస్టాండ్ సమీపంలోని శ్రీ రామాలయం నుండి శివాలయంలోని వేదిక వరకు భాగవతమును పల్లకీలో ఊరేగింపుతో భజన మండళ్ళచే శోభాయాత్ర జరుగుతుందని, ఈ శోభాయాత్రను జిల్లా విశ్రాంత న్యాయమూర్తి కాశీభట్ల శివప్రసాద్ ప్రారంభిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయకమిటీ చైర్మన్ ఎస్.మల్లేశ్వర రెడ్డి, అర్చకులు రాజేష్ శర్మ, భక్త సమాజం సభ్యులు జనార్ధన్, రాధాకృష్ణమూర్తి, రామనాథ రెడ్డి, పుష్పాబాయ్, లక్ష్మీ, శ్రీదేవి, ప్రసన్న, విజయలక్ష్మి, లలితా, మల్లిఖార్జున, జ్వాలాలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.



గోడపత్రికను విడుదల చేస్తున్న దృశ్యం

# విష్ణు నూతన ఆసుపత్రి ప్రారంభం

**ఉన్నత స్థాయి వైద్యానికి కేంద్రంగా నంద్యాల**
**ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ జి .రవికృష్ణ**



విష్ణు నూతన ఆసుపత్రి ప్రారంభిస్తున్న డాక్టర్ .రవికృష్ణ



విష్ణు నూతన ఆసుపత్రిలో ఐసీయూ ప్రారంభిస్తున్న డాక్టర్ రవి కృష్ణ, డాక్టర్ మధుసూదన్ రెడ్డి. చిత్రంలో ఆసుపత్రి నిర్వహకులు డాక్టర్ శంకర్ కుమార్, డాక్టర్ నాగ పూజిత

**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** ఉన్నత స్థాయి వైద్యానికి నంద్యాల కీలక కేంద్రంగా మారిందని ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ జి రవికృష్ణ అన్నారు. ప్రముఖ ఫిజీషియన్ టీ. శంకర్ కుమార్, ప్రసూతి స్త్రీవ్యాధి నిపుణురాలు డాక్టర్ నాగ పూజిత, వైద్యులు డాక్టర్ నాగరాజు, పబ్లిక్ హెల్త్ నిపుణులు డాక్టర్ జయరాం ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయంఎదురుగా ఏర్పాటు చేసిన విష్ణు నూతన ఆసుపత్రిని సోమవారం ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ జి.రవికృష్ణ ప్రారంభించారు.నంద్యాల ఐఎంఏనాయకులు డాక్టర్ మధుసూదన్ రెడ్డి, డాక్టర్ పనిల్ కుమార్, డాక్టర్ అరుణకుమారి ,డాక్టర్ వినోద్ కుమార్, డాక్టర్ లలిత ఓపి విభాగాలను, క్యాజువాలిటీ,ఐసీయూ, స్పెషల్ వార్డులు, ఆపరేషన్ థియేటర్ ,లేబరేటరీ విభాగాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా నంద్యాలలో వివిధ స్పెషాలిటీలు, సూపర్ స్పెషాలిటీలకు చెందిన వైద్యులు ఉన్నత స్థాయి శిక్షణ పొందిన తర్వాత నంద్యాలలో వైద్య సేవలు అందించడానికి ముందుకు రావడం హర్షణీయమన్నారు. ఉన్నత స్థాయి వైద్యానికి నంద్యాల కీలక కేంద్రంగా మారిందని, ప్రజలు నగరాలలోని ఆసుపత్రులకు వెళ్ళవలసిన అవసరం రావడం లేదన్నారు.ఆ కోవలో డాక్టర్ శంకర్ కుమార్, డాక్టర్ నాగపూజిత ,డాక్టర్ నాగరాజు ల ఆధ్వర్యంలో అత్యాధునిక వసతులతో, పరికరాలతో ఆసుపత్రిని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఆస్పత్రి నిర్వాహకులు డాక్టర్ శంకర్ కుమార్, డాక్టర్ నాగ పూజిత, డాక్టర్ నాగరాజు మాట్లాడుతూ తమ ఆసుపత్రి ద్వారా నంద్యాల ప్రాంతా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నంద్యాల వైద్యులు పాల్గొన్నారు.

# వరద బాధితులను ఆదుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత - మంత్రి ఫరూక్

**నంద్యాల అర్బన్, మేజర్న్యూస్ :** వరద బాధితులను ఆదుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని మైనార్టీ, న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. ప్రభుత్వం బాధితులకు అండగా నిలిచిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎంతో కృషి చేశారన్నారు. వరద ప్రాంతాల్లో ఉంటూ బాధితులకు సహకారం అందించారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వరద బాధితులను ఆదుకునేందుకు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారన్నారు. నంద్యాలలో వరద బాధితులకు పెద్ద ఎత్తున విరాళాలు అందిస్తున్నారన్నారు. ఇప్పటికే ముఖ్యమంత్రి సహాయ నిధికి చంద్రబాబు నాయుడుకు విరాళాలు అందించానన్నారు. సోమవారం ముఖ్యమంత్రి సహాయ నిధికి సాయిబాబా దేవాలయం కమిటి రూ. 3.50 లక్షల విరాళాన్ని అందించింది. సీనియర్ పాత్రికేయులు కందుకూరి శ్రీరామమూర్తి ఆధ్వర్యంలో దేవాలయ కమిటి సభ్యులు మంత్రి ఫరూక్కు చెక్కును అందజేశారు. నంద్యాల జిల్లా ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ ప్రతినిధులు రూ.1.50 లక్షల చెక్కును అందజేశారు. అధ్యక్షులు వాకా వర ప్రసాద్, కోశాధికారి మధు శేఖర్ల ఆధ్వర్యంలో చెక్కును ఫరూక్కు అందజేశారు. వారు మాట్లాడుతూ వరదలు రావడం బాధాకరమన్నారు. చాలా మంది బాధితులు నిరుపేదలుగా మిగిలిపోయారన్నా రు. మా వంతుగా ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళం అందజేశామన్నారు. వాకా శివశంకర్ యాదవ్, కాల్వ విజయ శేఖర్, శరత్కుమార్ లతో కలసి చెక్కును అందజేశారు. పెట్రోల్ బంక్ అసోసియేషన్ ప్రతిని ధులు రూ. 70 వేలు చెక్కును అందజేశారు. అసోసియేషన్ అధ్యక్షులు శివశంకర్ యాదవ్ ఆధ్వర్యంలో మంత్రికి అందజేశారు. శివశంకర్ యాదవ్ రూ. 25 వేలు, ప్రసాద్ రూ. 10 వేలు, బిపిసి రమేష్ , చక్ర ఫిలిం రూ. 5 వేల చొప్పున మరి కొందరు రూ.20 వేలు అందజేశారు. అలాగే పద్మావతినగర్లోని శ్రీకృష్ణ దేవాలయం ఆధ్వర్యంలో శ్రీకృష్ణ భగవాన్ సేవా సమితి రూ. 1,00,116 అందజేశారు. కృష్ణ, సుబ్బరాయుడు, వర ప్రసాద్, ఉన్నారు.



# ట్రాఫిక్ నియంత్రణకు ప్రణాళికాబద్ధంగా చర్యలు..

**నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా,ఎమ్మెల్యే కోట్ల...**



**డోన్ రూరల్ మేజర్ న్యూస్ :** డోన్ పట్టణంలో నానాటికి పెరిగిపోతున్న ట్రాఫిక్ నియంత్రణకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటామని నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ,డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డిలు అన్నారు.సోమవారం పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన ట్రాఫిక్ ఔట్ పోస్ట్ను ఎమ్మెల్యే కోట్ల తో కలిసి ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ప్రారంభించారు.అనంతరం పాతబస్టాండ్ లో నూతన ట్రాఫిక్ మోటర్ బైక్ లను వారు జెండా ఊపి ప్రారంభించారు.ట్రాఫిక్ నియంత్రణ లో ఉపయోగించే పలు పరికరాలను ,దుస్తులను సిబ్బందికి అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ట్రాఫిక్ నియంత్రణ లో ప్రజలు కూడా పోలీసు లకు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో డోన్ డిఎస్పీ శ్రీనివాసులు, పట్టణ,రూరల్ సి ఐ లు ఇంతియాజ్ భాష, సీఎం రాకేష్,ప్యాపిలి సి ఐ వెంకట రామిరెడ్డి,పట్టణ ఎస్ ఐ శరత్ కుమార్ రెడ్డి,రూరల్ ఎస్ ఐ మమత పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# బాక్సింగ్ పోటీల్లో ప్యాపిలి విద్యార్థినీల ప్రతిభ



**ప్యాపిలి మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రం నంద్యాలలో ఆదివారం జరిగిన జిల్లా స్థాయిబాక్సింగ్ పోటీల్లో ప్యాపిలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థినీలు బంగారు పతకాలు సాధించినట్లు విద్యార్థినీల తల్లిదండ్రులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 8వ తరగతి చదువుతున్న ఎం.అర్చన,ఏడవతరగతి చదువుతున్న తబియా, అయిసాలు బంగారు పతకాలు సాధించడం పట్ల తల్లిదండ్రులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# వర్షం కోసం పూజలు

**కొలిమిగుండ్లమేజర్,న్యూస్:** మండల కేంద్రమైన కొలిమిగుండ్లలోని తిమ్మనాయునిపేటలో వెలిసిన అగస్తేశ్వర స్వామి ఆలయములో గ్రామ ప్రజలు, గ్రామ పెద్దలు వర్షం కోసం సోమవారం పూజలు నిర్వహించారు. శివాలయంలోని శివలింగానికి సహస్త్ర కుంభ జలాభిషేకము, ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అలాగే గంగమ్మకు నవగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు ప్రసాద వితరణ గావించారు. ఈ సందర్భంగా అర్చకులు మాట్లాడుతూ పూర్వకాలము నుండి వర్షాలు కురవనప్పుడు అగస్తీశ్వర స్వామికి, గంగమ్మకు జలాభిషేకంతో పాటు అభిషేకాలు పూజలు నిర్వహించడం వల్ల వర్షాలు కురుస్తాయని నమ్మకం కొనసాగుతూ ఉంది. ఇందులో భాగంగానే వర్షాలు కురుస్తాయని నమ్మకం కొనసాగుతూ ఉంది. ఇందులో భాగంగానే వర్షాలు కురవక పోవడంతో శివాలయములో జలాభిషేకం నిర్వహించామని తెలిపారు.



జలాభిషేకం చేస్తున్న దృశ్యం

# ఘనంగా మిలాద్- ఉన్ -నబీ వేడుకలు

**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** పెద్దకడుబూరు మండల పరిధిలోని చిన్న తుంభళం. పెద్దకడుబూరు. హెచ్ మురువణీ. కల్లుకుంట. మేకడోనా. గంగులపాడు కంభళదిన్నే. బసలదోడ్డి. నౌలకల్. హనుమాపురం. ముచ్చిగేరి. జాలవాడీ. కంభళదిన్నె పీకలబెట్టా. గవిగట్టు. తదితర గ్రామాల్లోని ముస్లింలు సోదరులు సోమవారం అయా మసీదులవద్దకు వెళ్ళిప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించి ఘనంగా మిలాద్ ఉన్ నబీ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ముందుగా మండల కేంద్రమ్మైన పెద్దకడుబూరు గ్రామంలో ముస్లిం మతగురువుఅయిన అబ్దుల్ లతీఫ్ అధ్వర్యంలో ముస్లిం సోదరులు నూతన వస్త్రాలు ధరించి మిలాద్ ఉన్ నబీ అంటూ ఒకరినొకరు ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలియజేస్తూ గ్రామంలోఉన్న మసీదు నుండి మహమ్మద్ ప్రవక్త జన్మ దినం కావడంతో మహమ్మద్ ప్రవక్త మక్కామదీన మసీదు గుర్తులను ట్రాక్టర్ పై ఉంచి డిజెలతో జెండాలనుఊపుతూ ప్రధాన వీధుల గుండా పిల్లలు మొదలు కొని పెద్దలవరకు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు.



## ప్రవక్త బాటలో అందరూ నడవాలి.. ఎమ్మెల్యే బీవీ


ఎమ్మెల్యే బీవీకు శుభాకాంక్షలు తెలుపుతున్న మైనార్టీ నాయకులు

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** మహమ్మద్ ప్రవక్త అనేక మంచి మాటలు, మార్గాలుచూపారని, ఆయన చూపిన శాంతి మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలని ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర రెడ్డి అన్నారు. సోమవారం మహమ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా మిలాద్ – ఉన్– నబీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు స్థానిక టీడీపీ కార్యాలయంలోని పట్టణ టీడీపీ ముస్లిం మైనార్టీ నాయకులు ఎమ్మెల్యే బీవీని కలసి మిలాద్ –ఉన్ –నబీ శుభాకాంక్షలు తెలిపారు. శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రవక్త చూపిన బాటలో అందరూ నడవాలన్నారు. మత సామరస్యానికి ఎమ్మిగనూరు నియోజకవర్గం చాలా గొప్ప స్థానంలో ఉందన్నారు. హిందువులు ముస్లింలు క్రైస్తవులు అన్ని మతాలవారు అన్ని పండుగలు కలిసి మెలిసి జరుపుకునే అనవాయతీ మా ఎమ్మిగనూరులో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు హుసేన్ పీరా, తురేగల్ నజీర్ అహమ్మద్, కలీముల్లా, బందే నవాజ్, ఫారూక్, ఇషాక్, గట్టుఅల్తాఫ్, దాదా సాహెబ్, జిలాని బాషా, అబ్దుల్లా, హనీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మంత్రి టీజీ భరత్ ను కలిసిన తిరువీధి సురేష్

**వెల్దుర్తి ,మేజర్ న్యూస్ :**



వెల్దుర్తి పట్టణంలోని ఓ కిరాణ మర్చెంట్ తిరువీధి సురేష్ అనే వ్యక్తి తన కుటుంబ సభ్యులతో కలిసి రాష్ట్ర మంత్రి టీజీ.భరత్‌ను కర్నూలు పట్టణంలోని ఆయన స్వగృహంలో సోమవారం పుష్ప గుచ్ఛం అందించి మర్యాద పూర్వకంగా కలిశారు. ఆదివారం కర్నూలు నగరంలో జరిగిన వినాయక నిమజ్జనాలను తిలకించేందుకు వెళ్లి సోమవారంమంత్రి టీజీ. భరత్‌నుకలిసినట్లు తిరువీధి సురేష్ తెలిపారు.

### అలేబత్ తండా ఫీల్డ్ అసిస్టెంట్ వ్యవహారంలో ఆర్డీవో ప్రమేయం ఎందుకో..?

**ప్యాపిలి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని అలేబాద్ తాండ ఫీల్డ్ అసిస్టెంట్ వ్యవహారంలో కాకినాడ ఆర్డిఓ తిప్పే నాయక్ రాజకీయం చేస్తున్నారని, ఇది ఎంతవరకు సమంజసం అని తెలుగు యువత నంద్యాల జిల్లా సెక్రెటరీ ఎం గోపి నాయక్ ప్రశ్నించారు. పార్టీ కోసం తాము పనిచేస్తుంటే ఎక్కడో ఉండి ఆర్డిఓ రాజకీయం చేస్తున్నారని, వారికి సంబంధించిన వాళ్లకే ఫీల్డ్అసిస్టెంట్ ఇవ్వాలని అధికారులపై ఒత్తిడి తెస్తున్నారని ఆరోపించారు. రెండు నెలలుగా ఎంపీడీవో, ఎన్.ఆర్. ఇ.జి.ఎస్. కార్యాలయం చుట్టూ కాళ్లు అరిగేలా తిరుగుతున్న పట్టించుకునే వారే కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు.

## 19న మండల స్థాయి క్రీడా ఎంపిక పోటీలు

**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** 19వ తేదీన స్థానిక మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానం నందు మండల స్థాయి స్కూల్ గేమ్స్ ఎంపిక పోటీలు జరుగుతాయని మండల విద్యాశాఖ అధికారి శ్రీమతి అనురాధ మరియు మండల స్కూల్ గేమ్స్ సమన్వయకర్త దాదా పీర్ తెలిపారు. ఈ ఎంపిక పోటీలు అండర్ 14 మరియు అండర్ 17 బాల బాలికలకు కబడ్డీ ,కోకో, వాలీబాల్, షటిల్ బ్యాడ్మింటన్, చెస్ ,యోగ మరియు అథ్లెటిక్స్ క్రీడాంశములందు ఎంపిక పోటీలు నిర్వహించెదరని తెలిపారు. ఇందులో మండలంలోని అన్ని ప్రభుత్వ, జిల్లా పరిషత్ మరియు ప్రైవేట్ మేనేజ్మెంట్ కింద ఉన్నటువంటి పాఠశాలల విద్యార్థులు పాల్గొనవచ్చని తెలిపారు.

## రాష్ట్రస్థాయి యోగా పోటీల్లో కర్నూలు జట్టుకి మూడోస్థానం

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** యోగా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో ఈ నెల 14వతేదీ నుంచి 15వరకు విశాఖపట్నం భీమిలీలో జరిగిన 49వ రాష్ట్రస్థాయి యోగా పోటీలలో 149పాయింట్లతో కర్నూలు జిల్లా జట్టు మూడవ స్థానం సాధించినట్లు రాష్ట్ర యోగా సంఘం రాష్ట్ర నిర్వాహక అధ్యక్షుడు సిహెచ్ఏఆర్కె.వర్మ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అవినాష్‌శెట్టి తెలిపారు. వివిధ వ్యక్తిగత విభాగాల్లో సాకేత్(2వస్థానం), రేహావినూత్నరెడ్డి(మొదటి స్థానం), మహమ్మద్అసహాజ్(3వస్థానం),సాకేత్(4వస్థానం),మనుశ్రీ(మొదటిస్థానం), కృష్ణప్రియ(3వస్థానం), లిఖిత్(మూడవస్థానం),సందీప్(6వస్థానం),ధనుంజయచౌదరి(6వస్థానం), మనస్విని(6వస్థానం), పల్లవి(మొదటిస్థానం), మునిస్వామి(3వస్థానం) సాధించారు. వీరంతా అక్టోబర్ 24నుంచి 27వతేదీ వరకు హిమచల్‌ప్రదేశ్‌లో జరుగబోయే 49వ జాతీయ స్థాయి యోగా పోటీలకు అర్హత సాధించారన్నారు. భీమిలి ఎమ్మెల్యే గంటాశ్రీనివాస్ చేతులమీదుగాట్రోఫీ అందుకున్నారు.



# భక్తి శ్రద్ధలతో మిలాద్-ఉన్-నబీ వేడుకలు



**గోనెగండ్ల,మేజర్ న్యూస్ :** మహమ్మద్ ప్రవక్త జన్మదిన సందర్భంగా మిలాద్–ఉన్–నబీ వేడుకలను మండల కేంద్రం గోనెగండ్లతో పాటు హెచ్. కైరవాడి, పెద్దనేలటూరు, గంజిహళ్లి, పెద్దమరివీడు, కులుమాల, చిన్న మరివీడు, బైలుప్పల, అగ్రహారం, ఐరన్బండ తదితర గ్రామాలలో ముస్లిం సోదరులు సోమవారం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ముందుగా ఉదయం ఆయా దర్గాలు, మసీదులలో ప్రత్యేక ఫాలహాలు నిర్వహించారు. ప్రపంచానికి మహమ్మద్ ప్రవక్త బోధించిన శాంతి. నీతి, సహృద్భావం, దానగుణాన్ని, తెలియజేస్తూ ముస్లిం సోదరులు సంత మార్కెట్ సమీపంలో మౌలాలి కట్ట దగ్గర నుంచి భక్తి శ్రద్ధలతో జెండాను వైఎస్సార్ సర్కిల్ వరకు ఊరేగించారు. పండుగ వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీఐ గంగాధర్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# ఘనంగా మహమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలు

వెల్దుర్తిలో ముస్లింల భారీ ర్యాలీ



**వెల్దుర్తి మేజర్ న్యూస్ :** జగత్ ప్రవక్త మహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి జన్మదినం సందర్భంగా మండల కేంద్రమైన వెల్దుర్తిలో సోమవారం ముస్లింలు నారే తక్బీర్ , అల్లాహ్ అక్బర్ అనే నినాదంతో వెల్దుర్తి జామియా మసీదు నుండి వెల్దుర్తి పాతబస్టాండ్ మీదుగా పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం పెద్దలు మాట్లాడుతూ సకల మానవాళి మహమ్మద్ ప్రవక్తను ఆదర్శంగా తీసుకొని సత్ప్రవర్తనను, నీతి, నిజాయితీలను కలిగి సంఘ వ్యతిరేక చర్యలైన మద్యపానము జూదము లాంటి వ్యతిరేక చర్యలకు దూరంగా ఉండి దైవభక్తితో సత్ప్రవర్తన కలిగి జీవితాన్ని సన్మార్గంలో జీవించాలని ప్రవక్త యొక్క ఆచరణలను కొనసాగించి సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలు చేస్తూ జీవనాన్ని కొనసాగించాలని సందేశం ఇచ్చారు. అనంతరము ముస్లిం యువకులు బస్టాండ్ లో మిఠాయిలు పంచిపెట్టారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు మిఠాయిలు ,పండ్లను పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు మరియు యువకులు పాల్గొన్నారు.

# సమాజంలో అందరూ సోదర భావంతో మెలగాలి

(మొదటిపేజి తరువాయి..)




మహమ్మద్ప్రవక్త బోధించిన సూక్తులను పాటిస్తూ ముస్లింలు జీవించాలన్నారు. కర్నూలులో ప్రతి పండుగను అందరూ కలిసి మెలిసి జరుపుకుంటూ మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తున్నారని తెలి పారు. అదే విధంగా నగరంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు పరిగెల మురళీక్రిష్ణ ఆధ్వర్యంలో మిలాన్–ఉన్–నబి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహమ్మద్ప్రవక్త బోధించిన మార్గంలో అందరూ నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.


ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న ఎంపీ బస్తిపాటి నాగరాజు





# పశువైద్యం భవనం అసంపూర్తి..!

**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** పెద్దకడుబూరు మండల పరిధిలోని హెచ్. మురువణీ గ్రామాన్ని పశువైద్య ఉపకేంద్రంగా ఏర్పాటు చేసుకొని కంభళదహాల్. దోడ్డిమేకల. గంగులపాడు. రాగిమాన్ దోడ్డి.కొత్త గొల్లలదొడ్డి. గ్రామాలనుచేర్చారు.అయితే హెచ్. మురువణీ గ్రామంలో స్థానిక పశువైద్య కేంద్ర భవనం వర్షాలకు కారుతున్నందున అప్పటి గ్రామ సర్పంచ్ ఆభవన్నాన్ని పడగొట్టించి లింటిల్ లెవల్ వరకు భవనం కుట్టించాడని గ్రామస్తులు తెలిపారు. భవననిర్మాణికి నిధులు లేక 7 సంవత్సరాల కావస్తున్నా నేటికీ వరకు అసంపూర్తిగానేమిగిలి పోయిందని గ్రామస్తులు అంటున్నారు. దీంతో ఆసుపత్రి జూనియర్ వెటర్నరీ అసిస్టెంట్ అధికారితెలిపారు. పశువులకు సంభందించిన మందులను ఒక గుడిసేలో ఉంచుకుని అక్కడే పశువులకు వైద్యం చేసి పంపుతున్నామని వారు చెప్పారు . అలాగే వర్ష కాలంలో పశువుల గొర్రెలు మేకలు. బర్రెలకు వైద్యం చేయాలన్న తాముఅనేక ఇబ్బందులకు గురవుతున్నామని వారు పేర్కొంటున్నారు. అధేవిధంగా మిగతా గ్రామాలైన కంభళదహాల్. కోత్తగొల్లలదొడి. రాగిమాన్ దోడ్డి. దొడ్డిమేకల. గంగులపాడు వంటి గ్రామాల్లో పశువులకు బర్రెలకు. మేకలు గొర్రెలకు వైద్యం దేవునికే ఎరుకఅని అయాగ్రామాల రైతులుగొర్రెల కాపరులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పశువైద్యాధికారులు స్పందించి హెచ్ మురువణీ గ్రామానికి పశువైద్యాధికారిని నియమించాలని అసంపూర్తి గా ఉన్న భవనానికి నిధులు కేటాయించాలని అంతేకాకుండా పశువులకు ఇంకా మరికొన్ని మందులు సరఫరా చేయాలని గ్రామస్తులు జిల్లా పశువైద్యాధికా కారులను కోరారు.


హెచ్. మురువణీలోఆరుబయట పశువులకు వైద్యం చేస్తున్న వైద్య సిబ్బంది


చెట్టు కిందనే పశువులకు వైద్యం.చేస్తున్న వైద్య సిబ్బంది


పట్టించుకోని పశువైద్యాధికారులు

# నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకోవాలి : లబ్బి


మాట్లాడుతున్న లబ్బి వెంకటస్వామి

**కొత్తపల్లి, మేజర్‌న్యూస్ :** ఇటీవల కురిసిన భారీ వర్షాలతో రైతులు అప్పులు చేసి సాగు చేసిన పంటలు తీవ్రంగా నష్టపోయాయని, పంటలను నష్టపోయిన ప్రతి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని మాజీ ఎమ్మెల్యే వైసీపీ సీనియర్ నాయకుడు లబ్బి వెంకటస్వామి తెలిపారు. సోమవారం ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొలనుభారతి పుణ్యక్షేత్రాన్ని దర్శించుకున్నారు. ముందుగా ఆలయ పురోహితులు పూర్ణకుంభంతో ఆయనకు స్వాగతం పలికి అనంతరం సరస్వతి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సప్త శివాల్లో ఉన్న శివలింగాలకు పూజలు చేశారు. అనంతరం ఆర్యవైశ్య సత్రంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లబ్బి వెంకట స్వామి మాట్లాడుతూ మండలంలో వర్షాల వల్ల భారీగా పంటలు మొక్కజొన్న, కంది, మినుము, మిరప, ఇతర పంటలు తీవ్రంగా నష్టం వాటిల్లినట్లు తెలిపారు. రెవెన్యూ, వ్యవసాయ అధికారులు నిష్పక్షపాతంగా నష్టపోయిన రైతులను గుర్తించి ప్రభుత్వానికి నివేదికలు పంపి పరిహారం అందే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అప్పులు చేసి సాగు చేసిన పంటలు పంట కోసుకునే సమయంలో వర్షాలతో దెబ్బతినడంతో తీవ్రంగా నష్టపోయినట్లు తెలిపారు. శివ పురం వద్ద గల పెద్ద వాగు వరద నీటితో ఉప్పొంగడంతో మండలంలోని పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయి ఇబ్బందులు పడినట్లు తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి శివపురం పెద్దవాగుపై హైలెవల్ బ్రిడ్జి నిర్మించాలన్నారు. సరస్వతి క్షేత్రమైన కొలనుభారతి క్షేత్రంపై ప్రభుత్వం దృష్టి సారించాలన్నారు. గత ప్రభుత్వ హయాంలో దీపం పథకం క్రింద ఆలయాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదనలు పంపామని, ప్రస్తుతం ఉన్న తెలుగుదేశం ప్రభుత్వం ఆ ప్రతి పాదనను పరిశీలించి ఆలయాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయాలన్నారు. నిలిచిపోయిన రహదారి నిర్మాణాన్ని అమ్మవారి దేవాలయాన్ని పూర్తి చేసి ఆలయాన్ని పర్యటక కేంద్రంగా అభివృద్ధి చేసి భక్తులకు మెరుగైన వసతులు కల్పించాలన్నారు. తమ ప్రభుత్వ హయాంలో తనవంతుగా కొలనుభారతి క్షేత్రాన్ని అభివృద్ధి చేశామన్నారు. ఈ సమావేశంలో కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ గౌస్, సర్పంచ్ విష్ణు వర్ధన్‌రెడ్డి, మాజీ మండల ఉపాధ్యక్షులు మాబాష , మల్లిఖార్జున యాదవ్, రమణారెడ్డి, వివిధ గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


స్థలాన్ని పరిశీలిస్తున్న ఎంపీ బస్తిపాటి నాగరాజు

# టీడీపీతోనే బీసీలకు అభివృద్ధి

## కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు

**కల్లూరు, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీతోనే బీసీలకు అభివృద్ధి జరుగుతుందని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు. కర్నూలులోని బీసీ భవన్‌ను సందర్శించిన అనంతరం ఆయన నూతన బీసీ భవన్‌కు కేటాయించిన స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో తెలుగుదేశం పార్టీ హయాంలో నూతన బీసీ భవన్ నిర్మాణం కోసం స్థలం కేటాయించడంతోపాటు రూ. 5కోట్లు నిధులు మంజూరు చేసిందన్నారు. అయితే వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత బీసీ భవనం నిర్మాణం జరుగలేదన్నారు. ఇప్పుడు తెలుగుదేశం పార్టీ తిరిగి అధికారంలోకి వచ్చిందని, బీసీ భవన్ నిర్మాణం చేయడంతోపాటు పాత భవనాలకు మరమ్మతులు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు వై. నాగేశ్వరరావుయాదవ్, నక్కలమిట్ట శ్రీనివాసులు, మురళీ మనోహర్, రామక్రిష్ణ, రాంబాబు పాల్గొన్నారు.

# అక్టోబర్ 3 నుంచి దేవీ శరన్నవరాత్రులు

**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది పుణ్యక్షేత్రంలో అక్టోబర్ 3 నుంచి12 వరకు దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలను నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో నల్లకాల్వ శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఉత్సవాలకు సంబంధించి దేవస్థానం కార్యాలయంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ ఉత్సవాలను భక్తుల సమక్షంలో నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఉత్సవాల్లో ప్రత్యేక అలంకారాలు, ప్రత్యేక హోమాలు సహస్ర దీపాలంకరణ సేవలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ ఉత్సవాల్లో జరిగే పూజల్లో పాల్గొనే భక్తులు రూ. 13 వేలు చెల్లించి పూజల్లో పాల్గొనవచ్చునన్నారు. ప్రతి ఏడాది మాదిరిగానే ఈ ఏడాది ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎఇఓలు మధు, వేదపండితులు రవిశంకర్ అవధాని, ప్రధాన అర్చకులు మామిళ్ళపల్లె అర్జున శర్మ, ఉప ప్రధాన అర్చకులు జనార్ధన్ శర్మ, వెంకటేశ్వర్లు, ఇన్‌చార్జి పర్యవేక్షకులు శశిధర్‌రెడ్డి, ఇన్‌స్పెక్టర్లు హరినాథ్, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.


మహానంది దేవస్థానం కార్యాలయంలో సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

# ఘనంగా మంత్రి సత్యకుమార్ పుట్టినరోజు వేడుకలు


పండ్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** కర్నూలు నగరంలోని డాక్టర్ బ్రహ్మారెడ్డి హాస్పిటల్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖమంత్రి సత్యకుమార్‌యాదవ్ పుట్టినరోజు వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని రోగులకు బీజేపీ అధికార ప్రతినిధి పిటి. సాయిప్రదీప్ పండ్లు పంపిణీ చేశాఉ. ఈ సందర్భంగా పిటి. సాయిప్రదీప్ మాట్లాడుతూ మంత్రి సత్యకుమార్‌యాదవ్ రాష్ట్ర అభివృద్దిలో భాగస్వామి అవుతున్నారన్నారు. ప్రతి ఒక్కరికి వైద్యం అందేలా కృషి చేస్తున్నారన్నారు.

# హిజ్రాల ఆగడాలు... భక్తుల ఇబ్బందులు


హిజ్రాతో వాగ్వివాదం చేస్తున్న మహిళ

**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది సమీపంలోని పాలేరు వాగు వద్ద హిజ్రాల అగడాలకు మహానంది క్షేత్రానికి వచ్చే భక్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సోమవారం సుదూరు ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు దర్శనం అనంతరం తిరిగి వెళ్తుండగా టూరిస్టు బస్సును అడగించి రూ. 1000లు డిమాండ్ చేశారని భక్తులు పేర్కొన్నారు. ఇవ్వకపోవడంతో అసభ్యకరంగా ప్రవర్తిస్తూ బస్సు అద్దాలను ధ్వంసం చేశారని తెలిపారు. దీనిపై మహానంది పో లీసులకు ఫిర్యాదు చేశామని భక్తులను ఇబ్బందులకు గురి చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు.

# అందరికీ అభినందనలు

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్:** గడిచిన రెండు వారాలుగా గణేష్ నిమజ్జన మహోత్సవాన్ని విజయవంతం చేసేందుకు రాత్రింబవళ్లు శ్రమించిన నగర పాలక సంస్థ ఇంజనీర్, ప్రజారోగ్య, పట్టణ ప్రణాళిక విభాగాల అధికారులకు సిబ్బంది, సచివాలయ సిబ్బందికి మనస్ఫూర్తిగా అభినందనలు చెబుతున్నట్లు నగర పాలక సంస్థ కమిషనర్ పివి. రామలింగేశ్వర్ తెలిపారు. పాత్రికేయుల సహకారానికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. అన్ని శాఖల అధికారుల సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశామన్నారు.

# పెరిగిన వంట నూనెల ధరలు




**కర్నూలు టౌన్, మేజర్‌న్యూస్:** వంట నూనెల ధరలు భారీగా పెరిగాయి. పామాయిల్, సోయాబీన్, సన్‌ఫ్లవర్ నూనెలపై 20శాతం దిగుమతి సుంకం విధిస్తూ కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. ఇప్పటి వరకు వీటిపై ఎలాంటి సుంకం లేదు. పామాయిల్, సోయాబీన్, సన్‌ఫ్లవర్ నూనెలపై దిగుమతి సుంకాన్ని 12.5. శాతం నుంచి 32.5శాతానికి పెంచారు. రైతులకు మేలు చేకూర్చాలని కేంద్రం దిగుమతి సుంకం పంచినట్లు తెలిపింది. అగ్రికల్చర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్‌సెస్‌తోపాటు సోషల్ వెల్ఫేర్ సర్‌ఛార్జి అదనంగా విదేశాల నుంచి తక్కువ ధరకు శుద్ధి చేసిన నూనెల దిగుమతితో నూనె గింజ ధరలు క్షీణిస్తున్నాయి.

# వక్ఫ్‌బోర్డు సవరణ చట్టం ఎంతో ప్రయోజనకరం

- బోర్డులో మహిళల ప్రాతినిధ్యం హర్షణీయం
- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నగరూరు రాఘవేంద్ర


మాట్లాడుతున్న నగరూరు రాఘవేంద్ర

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** వక్ఫ్‌బోర్డుల చట్టాలను సవరించే బిల్లు ముస్లింలకు ఎంతో ప్రయోజనకరమని, బోర్డులో మహిళలకు ప్రాతినిధ్యం కల్పిస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం హర్షణీయమని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నగరూరు రాఘవేంద్ర పేర్కొన్నారు. సోమవారం నగరంలోని నరసింహారెడ్డి నగర్‌లో ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. ఎన్డీయే ప్రభుత్వం ప్రజలు మెచ్చే ఎన్నో సంస్కరణలు అమలు చేసిందన్నారు. వక్ఫ్‌బోర్డు చట్టాల్లో 40సవరణలకు కేంద్ర మంత్రి వర్గం ఆమోదం తెలిపిందని ఆయన అన్నారు. ఈ బిల్లు ద్వారా వక్ఫ్‌బోర్డు క్లెయిమ్స్ పారదర్శకంగా ఉంటాయని పేర్కొన్నారు. ఇలాంటి చారిత్రత్మక బిల్లులను మోదీ ప్రభుత్వం తీసుకరావడం హర్షణీయమని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో బీజేపీ నాయకులు శివయ్యశెట్టి, గోపాల్, రామాంజనేయులు, శ్రీను పాల్గొన్నారు.

